WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టై ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 189 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | గురువారం 3 జూలై 2025 | వెల : 2-00



## నాకు ఇంకేం ఆప్షన్ ఉంది చెప్పండి?

- డీకేఎస్ ఆసక్తికర వ్యాఖ్యలు
- బీజేపీ, జేడీఎస్‌ల సెటైర్లతో అది జరగొచ్చని జోరుగా ప్రచారం
- కర్ణాటకలో ముఖ్యమంత్రి త్వరలోనే మారతారంటూ ఊహాగానాలు
- "నన్ను సీఎంగా చేయాలని నేరు ఎవరినీ కోరలేదు
- నాకు మద్దతుగా మాట్లాడమని ఎవరినీ పురమాయించలేదు

2



## హిమాచల్‌ప్రదేశ్‌కు కేంద్రం సవతితల్లి ట్రీట్‌మెంట్

- ఆ రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధుల మంజూరులో కేంద్రం తాత్సారం చేస్తోంది
- భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటంతో 2023లో హిమాచల్‌ప్రదేశ్‌కు భారీ నష్టం వాటిల్లింది
- హిమాచల్‌ప్రదేశ్‌లో పరిస్థితులను చక్కదిద్దేందుకు కాంగ్రెస్ పార్టీ రూ.4,500 కోట్లు ఇచ్చింది
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే

2

## రాయలసీమ హార్టికల్చర్
# హబ్‌గా కుప్పం

- ఇప్పటికే రూ.125.13 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి
- గ్యాస్ కనెక్షన్ల నుంచి సౌర విద్యుత్ వరకు..
- కుప్పంలో సంక్షేమ కార్యక్రమాలు శుభారంభం
- శాశ్వతంగా విద్యుత్ ఛార్జీలు చెల్లించే పనిలేకుండా ప్రతి ఇంట్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు
- కుప్పం రూపురేఖలు మార్చబోతున్నాం
- రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా నియోజకవర్గం నిలవబోతోంది
- "అభివృద్ధి, సంక్షేమం రెండూ సమానంగా ఉండాలి
- సంపద సృష్టించి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలి.




స్వర్ణసాగరం చిత్తూరు/కుప్పం

'నేను అభివృద్ధి, సేవా రాజకీయాలు నేర్చుకున్నా. హత్యా రాజకీయాలు నాకు తెలియవు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమ యజ్ఞం చేస్తున్నానని.. ఎవరు ఎన్ని ఆటంకాలు సృష్టించినా అది ఆగదని తేల్చిచెప్పారు. చిత్తూరు జిల్లాలో తన సొంత నియోజకవర్గం కుప్పం పర్యటనకు వచ్చిన ఆయన.. బుధవారం సాయంత్రం శాంతిపురంలో నిర్వహించిన ప్రజావేదికలో మాట్లాడారు. వైసీపీ చేసిన విధ్వంసం తలుచుకుంటుంటే భయమేస్తోందన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలూ పడకేశాయని చెప్పారు. కేంద్ర నిధుల్ని కూడా తీసుకురాలేకపోయారని, పైగా రూ.లక్షల కోట్ల అప్పులుచేసి పోయారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పుడు రాజకీయాలు నేరమయం అయిపోయాయన్నారు. - మిగతా3లో




- కర్నూలు జిల్లా ఉపాధ్యాయురాలు కల్యాణికి అరుదైన గౌరవం
- ఆమె కృషిని ప్రశంసించిన మంత్రి లోకేశ్
- నివాసానికి ఆహ్వానించి సన్మానం
- ప్రభుత్వ విద్య బలోపేతం బాధ్యత టీచర్లదేనని వ్యాఖ్య.

3

స్వర్ణసాగరం అమరావతి

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే పవిత్ర బాధ్యత టీచర్లపైనే ఉందని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి లోకేశ్ చెప్పారు. మొదటి ఏడాదిలో సంస్కరణలు పూర్తిచేశామని, అభ్యసన ఫలితాలు సాధించడమే ఇక ఏకైక లక్ష్యమన్నారు. ప్రాథమిక విద్యలో అద్భుత ఫలితాలు సాధిస్తున్న కర్నూలు జిల్లా పత్తికొండ మండలం జేఎం తండాలోని ఏకోపాధ్యాయ పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.కల్యాణిని బుధవారం ఉండవల్లిలోని నివాసంలో ఆయన సన్మానించారు. వృత్తిపట్ల అంకితభావంతో పనిచేస్తున్న ఆమెను మంత్రి స్వయంగా తన నివాసానికి ఆహ్వానించారు. పట్టుదలతో పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. 'షైనింగ్ టీచర్' పేరుతో అభినందించారు. ఆమె నుంచి పలు సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 9,600 ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక టీచర్‌ను కేటాయించామని చెప్పారు. విద్యార్థులకు హోంవర్క్ ఇచ్చే అంశాన్ని కూడా పరిశీలిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన టీచర్లున్నారని, ప్రైవేటు కంటే నాణ్యమైన విద్య లభిస్తోందని, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు.

## కోవిడ్19 వ్యాక్సిన్ వల్ల గుండెపోటు

- ఆకస్మిక మరణాలకు.. కొవిడ్ టీకాలకు సంబంధం లేదు..
- స్పష్టం చేసిన ఐసీఎంఆర్-ఎయిమ్స్ స్టడీ..!
- భారత వైద్య పరిశోధనా మండలి ఎయిమ్స్ సంయుక్తంగా అధ్యయనం
- కరోనా మహమ్మారి తర్వాత 40 ఏళ్లలోపు వయస్సు ఉన్నవారిలో హార్ట్ ఎటాక్స్ పెరిగినట్లు నివేదికలు

2






## సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణకు చర్యలు

- రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత
- అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు
- జైళ్లలో గత ఐదేళ్లుగా కనీసం సీసీ కెమెరాలు కూడా పని చేయని పరిస్థితి ఉంది
- గ్రామస్థాయి నుంచి దాదాపు లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యం

3

# అండగా ఉంటాం

### సింగయ్య, జయవర్దన్ కుటుంబాలకు వైఎస్ జగన్ భరోసా
### పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని, ఆదుకుంటాం

- తొలుత చీలి సింగయ్య భార్య లూర్థు మేరి, పిల్లలు, ఇతర కుటుంబ సభ్యులు జగన్‌ను కలిశారు.
- సత్తెనపల్లికి చెందిన పాపసాని వెంకట జయవర్ధన్‌రెడ్డి గుండెపోటుకు గురై మృతి చెందిన సంగతి తెలిసిందే
- ఈ కుటుంబానికి కూడా వైఎస్సార్‌సీపీ అండగా నిలిచింది.



స్వర్ణసాగరం తాడేపల్లి

తన రెంటపాళ్ల పర్యటనలో మృతి చెందిన చీలి సింగయ్య, పాపసాని వెంకట జయవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి ఆ రెండు కుటుంబాలను రప్పించుకున్న ఆయన.. పార్టీ తరఫున అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. తొలుత చీలి సింగయ్య భార్య లూర్థు మేరి, పిల్లలు, ఇతర కుటుంబ సభ్యులు జగన్‌ను కలిశారు. ఇప్పటికే ఆ కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా నిలిచింది. రూ.10 లక్షల ఆర్థిక సాయం కూడా అందజేసింది. ఈ తరుణంలో సింగయ్య కుటుంబ సభ్యులను ఓదార్చిన వైఎస్ జగన్.. పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని, ఆదుకుంటామని - మిగతా3లో



## షేక్ హసీనాకు ఆరు నెలల జైలు శిక్ష

- ఆడియో లీక్ వ్యవహారంలో.. ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ కోర్టు ధిక్కరణ కింద ఆమెకు ఈ శిక్ష విధించిందని సమాచారం.
- గత ఏడాది అక్టోబర్‌లో షేక్ హసీనా.. రాజకీయ నాయకుడు షకీల్ అకాండ్ బుల్బుల్ మధ్య జరిగిన ఫోన్ సంభాషణ లీక్
- ఆమెతో పాటు అప్పటి నేతలు, సలహాదారులు, సైనికాధికారులపై నేరారోపణలు నమోదు

2


## మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీ రిలీఫ్

- ఆ వస్తువులపై పన్ను తగ్గించే యోచనలో కేంద్రం..?
- నిత్యావసర వస్తువులపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారాన్ని తగ్గించాలని యోచనలో కేంద్రం
- ఈ మార్పుల వల్ల ప్రభుత్వ ఖజానాపై సుమారు రూ. 40,000 కోట్ల నుంచి రూ. 50,000 కోట్ల భారం పడొచ్చని అంచనా.

2

### 'బాబు అనుకూల మీడియానే
## జగన్ బలం చూసింది.. ఒప్పుకుంది'

- పార్టీ కోసం పనిచేసిన వారికి తప్పకుండా ప్రాధాన్యం ఉంటుందని హామీ
- ఇదే సమయంలో చంద్రబాబు మోసాలను ప్రజల్లో ఎండగట్టాల్సిన బాధ్యత వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై ఉంది
- పెన్షన్లు పెంచామని చంద్రబాబు చెప్పుకుంటున్నారు
- దీనిపై ప్రజలే సమాధానం చెబుతారు : ఎంపీ వైవీ సుబ్బారెడ్డి.



మాకలం - సామాన్యుడి బలం
RNI No: APTEL/2020/1906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# కోవిడ్19 వ్యాక్సిన్ వల్ల గుండెపోటు

**ముంబై :** కొన్నేళ్లుగా దేశంలో అకస్మాత్తుగా సంభవిస్తున్న మరణాలకు సంబంధించి ఉన్న భయాలకు సమాధానం దొరికింది. భారతదేశంలో అకస్మాత్తుగా సంభవిస్తున్న మరణాలకు కరోనా వ్యాక్సిన్‌కు ఎలాంటి సంబంధం లేదని తేలింది. ఎఐఓఖీ, ౦ఎఎంఓూ లు చేసిన కొత్త అధ్యయనంలో ఈ విషయాన్ని తేల్చారు. నివేదిక ప్రకారం, గత నాలుగైదు ఏళ్లుగా ఆకస్మాత్తుగా సంభవిస్తున్న మరణాలకు కారణం కోవిడ్19 వ్యాక్సిన్ కాదు. కానీ ఇప్పటికే ఉన్న అనారోగ్య సమస్యలు, వ్యాధులు, చెడు జీవనశైలి, వంశపారంపర్యంగా తలెత్తిన అనారోగ్య కారణాలు వల్ల మరణాలు సంభవిస్తున్నాయని ఐసీఎంఆర్, ఏయిమ్స్ అధ్యయనంలో తేలింది. ఎవరికైనా గుండె సంబంధిత సమస్యలు, షుగర్ లేదా అధిక రక్తపోటు వంటివి ఉంటే, జన్యుపరంగా సమస్యలు ఉన్నా.. వెంటనే చికిత్స తీసుకోకపోతే ప్రాణాలు పోయే అవకాశం ఉంటుంది. కనుక దేశంలో ఇటీవల పెద్దలతో పాటు యువతలో సంభవిస్తున్న ఆకస్మిక మరణాలకు కోవిడ్19 వ్యాక్సిన్‌తో సంబంధం లేదని స్పష్టం చేశారు. తాజాగా అధ్యయనం ప్రకారం కోవిడ్19 వ్యాక్సిన్ సురక్షితమైనదని. కనుక కరోనా వ్యాక్సిన్ తీసుకున్న వారు దీని గురించి భయపడాల్సిన అవసరం లేదని సూచించారు. అధ్యయనంలో కరోనా వ్యాక్సిన్‌కు, అకస్మాత్తుగా సంభవించే మరణాలకు మధ్య ఎలాంటి సంబంధం లేదు. చాలా సందర్భాల్లో గతంలో ఉన్న అనారోగ్య సమస్యలు, ఇప్పటికే ఉన్న వ్యాధులు, వంశపారంపర్య కారణాలు, అనారోగ్యకరమైన జీవనశైలి వల్ల మరణాలు సంభవిస్తున్నాయి. అదే సమయంలో కోవిడ్19 వ్యాక్సిన్ల వల్ల కలిగే తీవ్రమైన దుష్ప్రభావం చూపడం చాలా అరుదు. ముఖ్యంగా 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల వారిలో గుండెపోటుతో అకస్మాత్తుగా సంభవించిన మరణాలను పరిశోధించడానికి రెండు ముఖ్యమైన అధ్యయనాలు నిర్వహించారు. ఈ శాస్త్రీయ అధ్యయనాలలో యువత, మధ్య వయస్కులోనూ అకస్మాత్తుగా సంభవిస్తున్న మరణాలకు కోవిడ్ టీకాలు తీసుకోవడం కారణం కాదని తేలింది. గుండెపోటుతో పాటు చెడు జీవనశైలి, ఇప్పటికే ఉన్న వ్యాధులు, మనకు తెలియకుండా పెరిగిన అనారోగ్య సమస్యలు, వంశపారంపర్య సమస్యలు కారణాలు కారణమని పేర్కొన్నాయి. మే నుంచి ఆగస్టు 2023 మధ్య దేశంలోని 19 రాష్ట్రాల్లోని 47 పెద్ద ఆసుపత్రులలో ఎఐఓఖీ ఈ అధ్యయనం నిర్వహించింది. అక్టోబర్ 2021 నుండి మార్చి 2023 మధ్య పూర్తిగా ఆరోగ్యంగా కనిపించిన వ్యక్తులు అకస్మాత్తుగా మరణించిన కేసులను నిపుణులు పరిశీలించారు. ఈ మరణాలకు, కోవిడ్ వ్యాక్సిన్లు తీసుకోవడానికి ఎలాంటి సంబంధం లేదని నివేదిక స్పష్టం చేసింది.౦ఎఎంఓూ ఢిల్లీ, ఎఐఓఖీ ల రెండో రీసెర్చ్ ఇంకా కొనసాగుతోంది. అకస్మాత్తుగా సంభవించే మరణాలకు గల కారణాలను మరింత లోతుగా అర్థం చేసుకోవడం ఈ అధ్యయనం ముఖ్య లక్ష్యం. ప్రారంభ ఫలితాలలో గుండెపోటు (మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్) సర్వసాధారణ కారణమని తేలింది. ఈ మరణాలకు వంశపారంపర్య కారణాలు సైతం కారణమని చాలా సందర్భాల్లో గుర్తించారు. ఇప్పటివరకు ఉన్న గణాంకాల ప్రకారం, గత కొన్నేళ్లతో పోల్చితే అకస్మాత్తుగా సంభవించే మరణాల సంఖ్యలో ఎటువంటి అసాధారణ పెరుగుదల కనిపించలేదు.



# రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా కుప్పం

-మొదటిపేజీ తరువాయి

'బాబాయిని చంపి మళ్లీ ఆయన కూతురిని ఇబ్బంది పెడుతున్నారు. నా చేతిలో కత్తిపెట్టి నారాసుర రక్తచరిత్ర అంటూ రాశారు. నేను శవ రాజకీయాలు, హత్యా రాజకీయాలు చేయను. ఇన్నేళ్లలో ఎప్పుడైనా ఒకరిని కొట్టినట్లు గానీ, చంపించినట్లు గానీ నా పేరు వినిపించిందా' అని ప్రశ్నించారు. జగన్ కారు కింద కార్యకర్త పడిపోతే కుక్క పిల్లను లాగేసినట్లు లాగిపడేశారని, చనిపోయిన వ్యక్తి భార్యను మేనేజ్ చేసి.. 'మా ఆయన కారు కింద పడి కాదు.. అంబులెన్సులో వెళ్తూ మరణించారు' అని చెప్పించారని ధ్వజమెత్తారు. 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం నిర్మూలించేందుకు కృషి చేస్తున్నానని, అందుకే పీ4 విధానానికి శ్రీకారం చుట్టానని తెలిపారు. రాష్ట్రంలోని 15 లక్షల బంగారు కుటుంబాల కోసం లక్ష మంది మార్గదర్శులను సిద్ధం చేసే బాధ్యత తనదేనన్నారు. ఆడబిడ్డల కష్టం తీర్చేందుకు ఆనాడు దీపం పథకం తీసుకొచ్చానని. ఇప్పుడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని తెచ్చానని చంద్రబాబు చెప్పారు.

**ఎక్కడా 4 వేల పెన్షన్ ఇవ్వడం లేదు..**

మంగళవారం కొవ్వూరు నియోజకవర్గంలో చెప్పులు కుట్టుకునే వ్యక్తి ఇంటికి వెళ్లానని. అతడికి డప్పు కళాకారుడి పెన్షన్ అందించానని.. చాలా సంతోషమేసిందని చెప్పారు. దేశంలో మరెక్కడా రూ.4 వేల పెన్షన్ ఇవ్వడం లేదన్నారు. 'ప్రతి నెలా 1వ తేదీన గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంటోంది. దివ్యాంగులకు అప్పట్లో రూ.3 వేలకు, ఇప్పట్లో రూ.6 వేలకు పెన్షన్ పెంచింది నేనే. మంచానికి పరిమితమైన వారికి జీతం తరహాలో నెలకు రూ.15 వేలు అందిస్తున్నా. తల్లికి వందనం విషయంలో మాట నిలబెట్టుకున్నా. ఐదుగురు పిల్లలున్న వారికి కూడా డబ్బులు వేశాం. దీనివల్ల రెండు లాభాలున్నాయి. పిల్లలను బాగా చదివిస్తారు, జనాభా తగ్గకుండా ఉంటుంది. 1, 11 తరగతుల వారికి అడ్మిషన్లు పూర్తయ్యాక డబ్బులు వేస్తాం. రైతులకు కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో పాటు రూ.14 వేలు రాష్ట్ర వాటాగా మొత్తం రూ.20 వేలను అన్నదాతా సుఖీభవ కింద అందించనున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కూడా అమలు చేస్తాం. వైసీపీ హయాంలో కంటే రెట్టింపు సంక్షేమం అందిస్తున్నాం' అని వివరించారు.



**ఈ ఏడాదే కుప్పానికి హంద్రీ-నీవా నీళ్లు**

వరుసగా 9 సార్లు కుప్పం ప్రజలు గెలిపించారని.. దేశంలోనే ఇదొక చరిత్రగా సీఎం పేర్కొన్నారు. హంద్రీ-నీవా కోసం రూ.3,890 కోట్లు విడుదల చేశామని గుర్తుచేశారు. ఒక ప్రాజెక్టు కోసం ఒకే విడతలో ఇన్ని నిధులివ్వడం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎప్పుడూ జరుగలేదన్నారు. ఈ ఏడాది కచ్చితంగా కుప్పానికి హంద్రీ-నీవా నీళ్లు తెస్తామని.. ఇందులో ఎలాంటి సందేహం లేదని స్పష్టంచేశారు. '10 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి నియోజకవర్గంగా, సోలార్ పవర్ ఉత్పత్తి కేంద్రంగా కుప్పాన్ని మారుస్తా. ఎయిర్‌పోర్టును రెండేళ్లలో పూర్తి చేసేలా కృషి చేస్తున్నాం. ఈ ఏడాది రూ.1,293 కోట్ల నిధులతో కుప్పం నియోజకవర్గంలో అభివృద్ధి పనుల్ని ప్రారంభించాం. ఇందులో రూ.125 కోట్ల పనులు పూర్తయ్యాయి. పురోగతిలో ఉన్న పనులు 2026 నాటికి పూర్తి చేస్తాం' అని తెలిపారు. అప్పటికే సుదీర్ఘంగా ప్రసంగించిన ఆయన.. ప్రజావేదికకు హాజరైన మహిళలనుద్దేశించి.. 'మీకు పాలు పిండే టైమయింది. రోజంతా ఎలా ఉన్నా.. సాయంత్రమైతే ఇళ్లకు వెళ్లిపోవాలి. అది నాకు తెలుసు' అంటూ ముగించారు. కుప్పంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పలు సంస్థలతో ఎంవోయూలు చేసుకున్నారు.

**సమస్యల తక్షణ పరిష్కారానికి ఆదేశం**

ప్రజావేదికలో ప్రసంగించాక.. 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా చంద్రబాబు బుధవారం రాత్రి శాంతిపురం మండలం తిమ్మరాజుపల్లెలో ఇంటింటికీ తిరిగారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఇంతవరకు చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించారు. రాత్రి 8.15కి మొదలుపెట్టి అర్ధరాత్రి 11గంటలు దాటేవరకు గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యులను పలుకరించారు. పిల్లలు ఏం చదువుతున్నారు.. పెద్దలకు ఆరోగ్యం ఎలాఉంది.. సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. ఏమైనా సమస్యలున్నాయా అని ప్రశ్నిస్తూ.. వారి సమాధానాలు ఓపికతో వింటూ ముందుకు కదిలారు. ప్రతి ఇంటి వద్దా కుటుంబ సభ్యులతో ఫొటోలు దిగారు. విద్య, వైద్యం, ఆర్థిక అవసరమున్న వారికి తక్షణ సాయం అందించాలని అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. అనంతరం తన ఇంటికి చేరుకున్నారు. ఆయన గురువారం కుప్పం రూరల్ మండలంలో పర్యటిస్తారు

## షేక్ హసీనాకు ఆరు నెలల జైలు శిక్ష

ఢాకా: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆరు నెలల జైలు శిక్షపడింది. కోర్టు ధిక్కరణ కేసులో బంగ్లా న్యాయస్థానం ఆమెకు ఈ శిక్ష విధించిందని బుధవారం(జులై 2న) అక్కడి మీడియా కథనాలు ఇస్తోంది. గత ఏడాది రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని పదవి కోల్పోయి, దేశం వీడిన షేక్ హసీనా.. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. అయితే.. గత ఏడాది అక్టోబర్‌లో షేక్ హసీనా.. రాజకీయ నాయకుడు షకీల్ అకాండ్ బుల్బుల్ మధ్య జరిగిన ఫోన్ సంభాషణ లీక్ అయ్యింది. అందులో న్యాయవ్యవస్థను బెదిరించేలా ఉన్న వ్యాఖ్యలపై కోర్టు ధిక్కార కేసు నమోదైంది. ఈ వ్యాఖ్యలకుగానూ హసీనాకు ఆరు నెలలు, షకీల్ బుల్బుల్‌కు 2 నెలల జైలు శిక్ష విధిస్తూ జస్టిస్ ఎం.డి. గోలం మోర్తుజా మొజుందర్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం తీర్పు ప్రకటించింది. ఇదిలా ఉంటే.. ఆమెతో పాటు అప్పటి నేతలు, సలహాదారులు, సైనికాధికారులపై నేరారోపణలు నమోదయ్యాయి. ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఇప్పటికే ఆమెకు అరెస్టు వారెంట్ జారీ చేసింది. ఆమెను స్వదేశానికి రప్పించేందుకు యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్వాతంత్ర్య సమరయోధుల వారసులకు 30 శాతం కోటా కొనసాగించాలన్న ప్రభుత్వం నిర్ణయంపై నిరుద్యోగులు కిందటి ఏడాది జూన్‌లో ఆందోళన చేపట్టారు. హైకోర్టు ఈ కోటాను సమర్థిస్తూ తీర్పు ఇవ్వడంతో.. నిరసనలు మరింత ఉధృతమయ్యాయి. సుప్రీంకోర్టు స్టే ఇచ్చినప్పటికీ, నిరసనలు తగ్గలేదు. క్రమంగా ఆ ఆందోళన హింసాత్మకంగా మారింది. ఘర్షణల్లో 300 మందికి పైగా మరణించగా.. వేలాది మందికి గాయాలయ్యాయి. కర్ఫ్యూ, ఇంటర్నెట్ షట్‌డౌన్, సైన్యం మోహరింపు వంటి కఠిన చర్యలు తీసుకున్నా.. పరిస్థితి అదుపులోకి రాలేదు. చివరకు.. షేక్ హసీనా రాజీనామా చేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ఆందోళనలు ప్రధాని నివాసాన్ని తాకడంతో.. ఆమె అక్కడి నుంచి భారత్‌కు వచ్చేశారు. 2024 ఆగస్టు 5న బంగ్లాదేశ్ ప్రధానమంత్రి పదవికి షేక్ హసీనా రాజీనామా చేశారు. ఆమె రాజీనామా అనంతరం, తాత్కాలిక ప్రధానిగా నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ బాధ్యతలు స్వీకరించారు.

## మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీ రిలీఫ్



ఈ ఏడాది ఆరంభంలో ఆదాయపన్నులో రాయితీలతో వేతన జీవులకు కొంత ఊరట కల్పించిన కేంద్ర ప్రభుత్వం తాజాగా మరో శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. నిత్యావసర వస్తువులపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారాన్ని తగ్గించాలని యోచిస్తున్నట్లు తెలిసింది. మధ్యతరగతి, తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలు ఎక్కువగా వినియోగించే వస్తువులపై ప్రస్తుతం 12 శాతంగా ఉన్న జీఎస్టీ శ్లాబును పూర్తిగా తొలగించడం లేదా ఈ శ్లాబులోని పలు వస్తువులను 5 శాతం శ్లాబులోకి మార్చడం వంటి ప్రతిపాదనలను కేంద్రం పరిశీలిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. టూత్‌పేస్ట్, టూత్ పౌడర్, గొడుగులు, కుట్టు మిషన్లు, ప్రెజర్ కుక్కర్లు, వంట పాత్రలు, గీజర్‌లు, తక్కువ సామర్థ్యం కలిగిన వాషింగ్ మెషీన్లు, ఎలక్ట్రిక్ ఐరన్ బాక్స్‌లు, సైకిళ్లు, రూ.1,000 కంటే ఎక్కువ ధర ఉన్న రెడీమేడ్ దుస్తులు, రూ.500 నుంచి రూ.1,000 మధ్య గల చెప్పులు, స్టేషనరీ వస్తువులు, వ్యాక్సిన్‌లు, సిరామిక్ టైల్స్, వ్యవసాయ ఉపకరణాలు వంటివి జీఎస్టీ తగ్గింపు జాబితాలో ఉన్నట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఈ నిర్ణయం అమలైతే ప్రతిపాదిత జాబితాలోని వస్తువులు తక్కువ ధరకే అందుబాటులోకి రానున్నాయి. ఈ కారణంగా పేద, మధ్య తరగతి కుటుంబాలపై కొంత భారం తగ్గనుంది.

ఈ మార్పుల వల్ల ప్రభుత్వ ఖజానాపై సుమారు రూ. 40,000 కోట్ల నుంచి రూ. 50,000 కోట్ల భారం పడొచ్చని అంచనా. అయినప్పటికీ, ధరలు తగ్గితే వినియోగం పెరిగి, దీర్ఘకాలంలో పన్ను వసూళ్లు పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది. జీఎస్టీ రేట్లను హేతుబద్ధీకరిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఇటీవలే పరోక్షంగా సంకేతాలిచ్చిన విషయం తెలిసిందే. రాబోయే 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ నెల చివర్లో జీఎస్టీ సమావేశం జరగొచ్చని సదరు వర్గాలు సూచిస్తున్నాయి.

## డాక్టర్లు ఒక నెలరోజులు సామాజిక బాధ్యత

**ముంబై :** వైద్యులు ఏడాదిలో ఒక నెలరోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలని రేవంత్ రెడ్డి కోరారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందన్నారు. హైదరాబాద్ ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్ ను అందుబాటులోకి తెచ్చినం డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఆయన హైదరాబాద్, తెలంగాణకు గొప్ప పేరు తీసుకొచ్చారని ప్రశంసించారు.డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం ఆయనకు పద్మవిభూషణ్ ఇచ్చింది. అయితే ఆయన భారతరత్నకు అర్హులు అని, ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి నా వంతు ప్రయత్నం చేస్తా అని సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు.౦ఎఉ ఆసుపత్రిలో 66 దేశాల నుంచి పేషంట్స్ ట్రీట్మెంట్ కు వస్తున్నారు.. ఇది గర్వకారణం. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామన్న రేవంత్ రెడ్డి.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్ గా ఉంటుందని తెలిపారు.హైదరాబాద్ ను హెల్త్ టూరిజం హబ్ గా మార్చేందుకు కృషి చేస్తున్నాం, అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు రేవంత్ రెడ్డి. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందిసెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకి హెల్త్ ప్రొఫైల్ కార్డుని క్రియేట్ చేస్తాం. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయి. ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థ పోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ ఉంటున్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేసే అవకాశం ఉందని రేవంత్ రెడ్డి అన్నారు.మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్ కు ౦ఎఉ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రపంచదేశాలతో పోటీ పడగలుగుతున్నామని తెలిసేలా చేశాం. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయన్నారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించాం. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో వెళ్తున్నామని తెలంగాణ సీఎం అన్నారు

## విద్యార్థినినీ ట్రాప్ చేసిన లేడీ టీచర్

**ముంబై :** ఒక స్టూడెంట్‌ను లేడీ టీచర్ ట్రాప్ చేసింది. అతడికి ఆందోళన తగ్గించే మందులు ఇచ్చి ఏడాదిగా అత్యాచారానికి పాల్పడింది. విద్యార్థి ప్రవర్తనలో మార్పు గమనించిన తల్లిదండ్రులు అతడ్ని ఆరా తీయగా అసలు విషయం చెప్పాడు. దీంతో పేరెంట్స్ ఫిర్యాదుతో ఆ ఉపాధ్యాయురాలిని పోలీసులు అరెస్ట్ చేశారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. ప్రముఖ విద్యా సంస్థలో 40 ఏళ్ల లేడీ టీచర్ ఇంగ్లీష్ బోధిస్తున్నది. వివాహిత అయిన ఆ మహిళకు పిల్లలు కూడా ఉన్నారు.కాగా, 2023 డిసెంబర్‌లో స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా డ్యాన్స్ బృందంలో ఉన్న 11వ తరగతి చదువుతున్న 16 ఏళ్ల మగ విద్యార్థి పట్ల ఆ ఉపాధ్యాయురాలు ఆకర్షితురాలైంది. 2024 జనవరిలో లైంగిక సంజ్ఞలతో అతడ్ని కవ్వించింది. అయితే తొలుత ఆ విద్యార్థి ఆసక్తి చూపలేదు. ఆ లేడీ టీచర్‌కు దూరంగా ఉన్నాడు. దీంతో తన ఫ్రెండ్ సహాయాన్ని ఆమె కోరింది. ఆ విద్యార్థితో ఆమె మాట్లాడింది. మధ్యవయసు మహిళలు, టీనేజ్ అబ్బాయిల మధ్య సంబంధాలు చాలా సాధారణమని చెప్పింది. దీంతో లేడీ టీచర్‌ను కలిసేందుకు అతడు అంగీకరించాడు. మరోవైపు ఆ విద్యార్థిని ఉపాధ్యాయురాలు కారులో ఒకచోటకు తీసుకెళ్లింది. బలవంతంగా అతడి బట్టలు విప్పి లైంగికంగా వేధించింది. కొన్ని రోజులపాటు ఆ యువకుడు ఆందోళన చెందగా యాంటీ యాంగ్జైటీ మాత్రలు ఇచ్చింది. ఆ తర్వాత ఆ స్టూడెంట్‌ను ముంబైలోని ఫైవ్‌స్టార్ హోటల్స్, ఎయిర్‌పోర్ట్ సమీపంలోని స్టార్ హోటల్స్‌కు చాలాసార్లు కారులో తీసుకెళ్లింది. అతడికి మద్యం తాగించి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడింది.కాగా, ఆ విద్యార్థిలో మార్పును అతడి పేరెంట్స్ గమనించారు. అతడ్ని నిలదీయగా లేడీ టీచర్‌తో ఉన్న రిలేషన్ గురించి చెప్పాడు. అయితే తమ కుమారుడి చదువు ప్రభావితం కాకుండా ఉండేందుకు కొంతకాలం వారు మౌనంగా ఉన్నారు. అతడ్ని కట్టడి చేశారు. 12వ తరగతి బోర్డు పరీక్షల తర్వాత ఆ విద్యార్థి ఆ స్కూల్ నుంచి వెళ్లిపోయాడు. అయితే తన పనిమనిషి ద్వారా అతడ్ని ఆ టీచర్ సంప్రదించింది. తనను కలవాలని చెప్పింది.మరోవైపు ఈ విషయం తెలిసిన విద్యార్థి తల్లిదండ్రులు ఆ ఉపాధ్యాయురాలిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోక్సో చట్టంతోపాటు పిల్లల సంరక్షణ చట్టంలోని సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు తర్వాత ఆ లేడీ టీచర్‌ను అరెస్ట్ చేశారు. ఆమె వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ ఉపాధ్యాయురాలికి సహకరించిన ఆమె ఫ్రెండ్‌పై కూడా కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

## హిమాచల్‌ప్రదేశ్‌కు కేంద్రం సవతితల్లి ట్రీట్‌మెంట్



హిమాచల్‌ప్రదేశ్‌కు కేంద్రం సవతితల్లి తల్లి ట్రీట్‌మెంట్ ఇస్తోందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. ఆ రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధుల మంజూరులో కేంద్రం తాత్సారం చేస్తోందని ఆరోపించారు. భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటంతో 2023లో హిమాచల్‌ప్రదేశ్‌కు భారీ నష్టం వాటిల్లిందని, దాంతో రూ.9000 కోట్ల నిధులు మంజూరు చేయాలని అక్కడి ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని ఖర్గే తెలిపారు. అయితే రెండేళ్లయినా పెండింగ్ నిధులు మంజూరు చేయకుండా కేంద్రం తాత్సారం చేస్తోందని ఖర్గే విమర్శించారు. 2023లో హిమాచల్‌ప్రదేశ్‌లో పరిస్థితులను చక్కదిద్దేందుకు కాంగ్రెస్ పార్టీ రూ.4,500 కోట్లు ఇచ్చిందని, కేంద్రం కేవలం రూ.433 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుందని ఆరోపించారు. 2023 పెండింగ్ నిధుల పేరుతో కేంద్రం ఇప్పుడు రూ.2000 కోట్లు ప్రకటించి క్రెడిట్ మొత్తం తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఇప్పుడు కూడా భారీ వర్షాలు, వరదలతో హిమాచల్‌ప్రదేశ్ అతలాకుతలం అవుతోంది. ఈ వర్షాలు, వరదలవల్ల ఇప్పటివరకు జరిగిన వేర్వేరు ఘటనల్లో అక్కడ 51 మంది మరణించారని, మరో 22 మంది గల్లంతయ్యారని అధికారిక లెక్కలు చెబుతున్నాయి.

## 'సిక్కిం పొరుగు దేశమా?' బీజేపీ చురకతో కాంగ్రెస్ నేత క్షమాణలు

**న్యూఢిల్లీ:** కొందరు రాజకీయ నేతల ప్రసంగాల్లో అప్పుడప్పుడు తప్పులు దొర్లుతుంటాయి. దీంతో వారు అభాసుపాలవుతుంటారు. తాజాగా సిక్కింనకు చెందిన కాంగ్రెస్ నేత ఇదేవిధమైన వివాదంలో చిక్కుకున్నారు. తరువాత క్షమాపణలు చెప్పడంతో పాటు పొరపాటున నోరు జారానని వివరణ కూడా ఇచ్చారు. సిక్కిం కాంగ్రెస్ నేత అజోయ్ కుమార్ సిక్కింను పొరుగు దేశం అని పేర్కొన్న ఒక వీడియో వెలుగులో రావడంతో అతని మాటలు వివాదాస్పదంగా మారాయి. దీనిపై బీజేపీ విమర్శలు గుప్పించింది. దీంతో అజోయ్ కుమార్ ఒక ప్రకటనలో తన నోరు జారడం వల్ల అలా జరిగిందంటూ క్షమాపణలు చెప్పారు. తాను విలేకరుల సమావేశంలో భారత్- పొరుగు దేశాల మధ్య క్షీణిస్తున్న సంబంధాల గురించి మాట్లాడుతూ, పొరపాటున సిక్కింను పొరుగు దేశంగా ప్రస్తావించాను. ఇది అనుకోకుండా జరిగిన మానవ తప్పిదమంటూ అజోయ్ కుమార్ తన తప్పుకు వివరణ ఇస్తూ క్షమాపణలు కోరారు.

## జడ్పిటిసి రామకృష్ణ పై కేసు నమోదు ఆపై పోలీసుల విచారణ


వాకాడు స్వర్ణసాగరం :

తమ విధులకు ఆటంకం కలిగించారన్న ఉపాధి హామీ ఏపీవో విజయమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు వాకాడు జడ్పిటిసి రౌతు రామకృష్ణ తో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేశారు. అనంతరం విచారణ చేపట్టిన ఎస్సై నాగబాబు ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీవో విజయమ్మతో పాటు ఉపాధి హామీ సిబ్బందిని బుధవారం విచారించారు. కేసు నమోదు చేసిన ఐదుగురిలో ఒకరిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ నాగబాబు తెలిపారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ‘బాబు అనుకూల మీడియానే జగన్ బలం చూసింది.. ఒప్పుకుంది’



**గుంటూరు:** వైఎస్సార్‌సీపీ జెండా మోసిన వారికి, పార్టీ కోసం పనిచేసిన వారికి తప్పకుండా ప్రాధాన్యం ఉంటుందని హామీ ఇచ్చారు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి. ఇదే సమయంలో చంద్రబాబు మోసాలను ప్రజల్లో ఎండగట్టాల్సిన బాధ్యత వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై ఉందన్నారు. పెన్షన్లు పెంచామని చంద్రబాబు చెప్పుకుంటున్నారు. దీనిపై ప్రజలే సమాధానం చెబుతారు అని కామెంట్స్ చేశారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అధ్యక్షతన వైఎస్సార్‌సీపీ నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి, గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, నియోజక వర్గాల ఇంఛార్జిలు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. అనంతరం, వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ..‘ప్రజలను మరోమారు మభ్యపెట్టేందుకు చంద్రబాబు తొలి అడుగు కార్యక్రమం చేస్తున్నారు. చంద్రబాబు మోసాలను ప్రజల్లో ఎండగట్టాల్సిన బాధ్యత మనపై ఉంది. అందుకే బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ చేపడుతోంది.

వైఎస్ జగన్ చేసింది సుపరిపాలనో.. చంద్రబాబు చేసేది సుపరిపాలనా అనేది ప్రజలకు తెలియజేయాలి. కరోనా సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా జగన్ చేసింది సుపరిపాలన. పెన్షన్లు పెంచామని చంద్రబాబు గొప్పలు చెబుతున్నాడు. ఎంతమంది పెన్షన్లు అందక ఇబ్బంది పడుతున్నారో మారుమూల గ్రామాలకు వెళితే తెలుస్తుంది. అదే వైఎస్ జగన్ సీఎంగా ఉండి ఉంటే ఈ ఏడాది కాలంలో ఏం చేయగలిగేవారో ప్రజలకు మనం తెలియజేయాలి. వైఎస్ జగన్ చెప్పినట్లు మన కార్యకర్తలకు సెల్ ఫోనే ఆయుధం. కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటాం. జెండా మోసిన వారికి ప్రాధాన్యం ఉంటుంది.

మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..‘ఎన్నికల్లో చంద్రబాబు, టీడీపీ నేతలు ఇంటింటికీ తిరిగారు. బాండ్లు చూపించి మరీ ఎంతెంత వస్తాయో చెప్పారు. చంద్రబాబు రీకాల్ కార్యక్రమంలో బాబు ఇచ్చిన హామీలను ప్రజలకు వివరించడం మన బాధ్యత. నియోజకవర్గం, మండల స్థాయిలో చంద్రబాబు రీకాల్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలంతా విజయవంతం చేయాలి. కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది. ప్రజలు ఈ ప్రభుత్వంపై సంతృప్తిగా లేరు. ప్రభుత్వ వైఫల్యాన్ని మనం ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి.

మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ..‘పోరాటాలు మనకు, మన పార్టీకి కొత్త కాదు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడానికి పోరాటం చేసిన పార్టీ వైఎస్సార్‌సీపీ. వైఎస్ జగన్ నేతృత్వంలో మరోసారి మనం పోరాటాలకు సిద్ధమవ్వాలి. ఆచరణ కాని అబద్ధాల్లో చంద్రబాబు ఆరితేరిన వ్యక్తి. వైఎస్ జగన్‌ను చూసి చంద్రబాబు మారాడని ప్రజలు భ్రమపడి ఓటేశారు. వైఎస్సార్‌సీపీ పోరాటం వల్లే ఈ ప్రభుత్వం తల్లికి వందనం ఇచ్చింది. వైఎస్ జగన్ సత్తెనపల్లి కార్యక్రమానికి ఎవరూ కార్లు పెట్టవద్దని పోలీసులు హెచ్చరించారు. కానీ, వేల మంది అభిమానులు స్వచ్ఛందంగా వైఎస్ జగన్ వెంట తరలివచ్చారు. చంద్రబాబు అనుకూల మీడియానే వైఎస్ జగన్ బలం గురించి నిజం ఒప్పుకుంటోంది. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలంతా సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించాలి.

మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌కు, వైఎస్సార్‌సీపీకి అనుసంధానం కార్యకర్తలే. సచివాలయాలను నమ్ముకుని మనం మునిగిపోయాం. రెండు అబద్ధాలు చెప్పి అయినా సరే మనం అధికారంలోకి వద్దామని వైఎస్ జగన్‌ను కోరాం. కానీ, అబద్ధాలు వద్దని వైఎస్ జగన్ చెప్పారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే దమ్ము లేని వ్యక్తి చంద్రబాబు. ఈ ఐదేళ్లూ పనిచేసిన మన కార్యకర్తలను మర్చిపోకుండా పేర్లు రాసుకుందాం. మళ్లీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి న్యాయం చేస్తాం. చంద్రబాబు ష్యూరిటీ మోసం గ్యారంటీని మనం జనంలోకి తీసుకెళ్లాలి. జంప్ జిలానీలంతా టీడీపీలోకి పోయారు. మన దగ్గర దమ్ బిర్యానీ వంటి

# ఫ్రీ బస్సు కోసం పక్కా ప్లాన్



**విజయవాడ :** ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకంలోని మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి కల్పించనున్నారు. పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలన్నారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే ఉండాలని? ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే, ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఖర్చు ఎలా తగ్గించుకోవాలి… ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సమర్థత పెంచుకోవాలని చెప్పారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.‘బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలి. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్… ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించండి. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం… ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించండి” అని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.కొత్త పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందిని సీఎంకు అధికారులు వివరించారు.రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారు. వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉంది.ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు.ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉంది. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చు.

మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుంది.ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా… ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ

# చంద్రబాబు కొత్త ఒరవడి

**రాజమండ్రి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆయన.. పాలనలో తనదైన ముద్ర వేసుకున్నారు. విజనరీ నాయకుడుగా, టెక్నాలజీ సీఎంగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు ప్రజలతో మమేకమవుతూ జనాదరణ పొందుతున్నారు. ఏడాది పాలనలో ప్రతీనెల ఒక జిల్లా లేదా ప్రాంతంలో పర్యటించి పింఛన్ల పంపిణీ కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమవుతున్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో పరిపాలనపై ఎక్కువ దృష్టి పెట్టి, ప్రజా సంబంధాలను కొంతవరకు నిర్లక్ష్యం చేస్తారనే విమర్శలను ఎదుర్కొన్నారు. అయితే, 2024 జూన్‌లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, ఈ విమర్శలను పటాపంచలు చేస్తూ, ప్రజలతో నేరుగా సంబంధం బలోపేతం చేసుకుంటున్నారు. ప్రతినెలా 1వ తేదీన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటూ, గత 12 నెలలుగా అత్యంత చురుకైన ప్రజా సంబంధాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆయన గ్రామీణ స్థాయిలో ప్రజల సమస్యలను స్వయంగా అర్థం చేసుకుంటూ, పాలనను మరింత పారదర్శ కంగా, సమర్థవంతంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు.2024 జూలై 1 నుంచి ప్రారంభమైన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో చంద్రబాబు స్వయంగా భాగస్వామ్యం కావడం ఒక విశేషం. ఈ కార్యక్రమం కేవలం పింఛన్‌ల పంపిణీకే పరిమితం కాకుండా, ప్రజలతో రోజంతా గడిపే అవకాశంగా మారింది. తాజాగా కోవూరు మల్కాపల్లి గ్రామంలో ఈ రోజు (జూలై 1, 2025) జరిగిన 12వ వరుస కార్యక్రమంలో, చంద్రబాబు పింఛన్ పంపిణీని పూర్తి చేసి, స్థానికులతో సంభాషించి వారి అభిప్రాయాలను, సమస్యలను తెలుసుకున్నారు. ఈ విధానం ద్వారా, ఆయన పాలనా వ్యవస్థలోని లోటుపాట్లను గుర్తించి, వాటిని సరిచేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వంటి విపక్ష నాయకులు చంద్రబాబు వయస్సును సమస్యగా పేర్కొంటూ విమర్శలు చేసినప్పటికీ, చంద్రబాబు తన చురుకైన పనితీరుతో వాటిని తిప్పికొడుతున్నారు. 70 ఏళ్ల వయసులోనూ, ఆయన ప్రజల మధ్యకు వెళ్లి, వారితో నేరుగా మాట్లాడటం, సమస్యలను వినడం వంటి చర్యల ద్వారా తన శక్తిసామర్థ్యాలను నిరూపించుకుంటున్నారు. గతంలో జగన్ ప్రభుత్వంలో ఇటువంటి చురుకైన ప్రజా సంబంధాలు కనిపించలేదని, చంద్రబాబు ఈ విషయంలో ఒక ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పవచ్చు.ఈ నూతన విధానం కేవలం పింఛన్ పంపిణీకే పరిమితం కాకుండా, ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలను సేకరించే వేదికగా మారింది. ప్రతి నెలా గ్రామస్థాయిలో జరిగే ఈ కార్యక్రమాలు, పాలనా వ్యవస్థలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచుతున్నాయి. ఈ చర్యలు ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకాన్ని కలిగిస్తూ, చంద్రబాబు నాయకత్వంలో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయి

# అండగా ఉంటాం..

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ సింగయ్య కుటుంబాన్ని వెంట పెట్టుకుని వచ్చారు. అదే సమయంలో.. ఈ పర్యటనలో సత్తెనపల్లికి చెందిన పాపసాని వెంకట జయవర్ధన్‌రెడ్డి గుండెపోటుకు గురై మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ కుటుంబానికి కూడా వైఎస్సార్‌సీపీ అండగా నిలిచింది. తక్షణమే పార్టీ తరఫున రూ.10 లక్షల సాయం అందజేశారు. ఇవాళ జయవర్ధన్ తల్లిదండ్రులు సావిత్రి, భాస్కర్ రెడ్డి, సోదరుడు మణికంఠ రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు జగన్‌ను కలిశారు. జయవర్ధన్ కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ అన్నివిధాల ఆదుకుంటుందని ఈ సందర్భంగా వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. ఈ కుటుంబం వెంట వైఎస్సార్‌సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి వచ్చారు.




-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా ప్రభు త్వం చర్యలు తీసుకుంటోందని, వాటి బలోపేతానికి సీరియస్‌గా పనిచేస్తోందని చెప్పారు.

**నాలుగు రెట్లు పెరిగిన విద్యార్థుల సంఖ్య**

జేఎం తండాలోని ఏకోపాధ్యాయ పాఠశాలకు 2017లో కల్యాణి బదిలీపై వెళ్లారు. ఆ సమయంలో 1 నుంచి 5 తరగతుల వరకు 14 మంది విద్యార్థులు మాత్రమే ఆ పాఠశాలలో ఉన్నారు. వారిలోనూ రోజూ బడికి వచ్చేది ఇద్దరే. ఒక దశలో బడిని మూసేయాలని భావించారు. అయితే, కల్యాణి సొంత డబ్బుతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించి, మౌలిక సదుపాయాల కల్పన చేపట్టారు. ఇంటింటికీ తిరిగి ఆ పాఠశాలపై నమ్మకం కలిగించారు. ఫలితంగా 2020–21 నాటికి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 53కి పెరిగింది. పొరుగు గ్రామాల నుంచి కూడా విద్యార్థులు రావడం ప్రారంభమైంది. అక్కడ చదివినవారిలో 23 మంది గురుకులాల్లో, ఒకరు నవోదయ పాఠశాలలో అడ్మిషన్ పొందారు.

# ఇదంతా రాజకీయ డ్రామా



**అనంతపురం:** ఉనికి కోసమే బనకచర్ల అంశాన్ని భారాస తెరపైకి తీసుకొచ్చిందని ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాయలసీమకు గోదావరి నీళ్లు రావాలని గతంలో కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. అనంతపురంలో మీడియాతో పయ్యావుల మాట్లాడారు. “భారాసలో నెలకొన్న అంతర్గత వివాదంలో ఆ పార్టీ నేత హరీశ్‌రావు తన ఉనికిని కాపాడుకునేందుకు బనకచర్ల అంశాన్ని తెరపైకి తెచ్చారు. మిగతావాళ్లు ఆయన ట్రాప్‌లో పడి మాట్లాడుతున్నారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ అంశంపై ఎక్కడా మాట్లాడటం లేదు. ఇదంతా రాజకీయ డ్రామా. బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకి ఏ విధమైన నష్టమూ జరగదు. కిందికి పోయే నీటిని వాడుకుంటే పైరాష్ట్రాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు” అని పయ్యావుల కేశవ్ అన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణకు చర్యలు

తుని పట్టణం: నేరాల నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానంతో గట్టి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. కాకినాడ జిల్లా తునిలో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్, ఆధునికీకరించిన ఉప కారాగారాన్ని ఎమ్మెల్యే యనమల దివ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జైళ్లలో గత ఐదేళ్లుగా కనీసం సీసీ కెమెరాలు కూడా పని చేయని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి దాదాపు లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పనిచేస్తున్నట్టు చెప్పారు. విజయవాడ కమిషనరేట్ పరిధిలో 7500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు, రాజకీయాలకు సంబంధం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి అనుగుణంగా పని చేయాలని, రాజకీయ నాయకులకు అనుగుణంగా పని చేస్తే ఇబ్బందులు వస్తాయని సూచించారు.

## జగన్ పాదయాత్ర 2.0

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరిగి ఏడాది పూర్తయింది. టీడీపీ–జనసేన–బీజేపీ ఘన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. చంద్రబాబునాయుడు సీఎం అయ్యారు. జనసే అధినేత పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారు. 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న వైసీపీ ఈ ఎన్నికల్లో కేవలం 11 సీట్లకు పరిమితమైంది. ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. ఈ క్రమంలో కూటమి సర్కార్ ఏడాది పాలన తర్వాత వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. మరోసారి జనంలోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. యువనేతల సమావేశంలో తన నిర్ణయం ప్రకటించారు.జగన్ 2017–19 మధ్య చేసిన ‘ప్రజా సంకల్పయాత్ర’ ఆయనకు రాజకీయంగా గణనీయమైన విజయాన్ని అందించింది. ప్రజల మధ్య ఉండడం, వారి సమస్యలను ఆలకించడం ద్వారా ఆయన వైసీపీని అధికారంలోకి తీసుకొచ్చారు. రాబోయే ఎన్నికల ముందు కూడా అదే ఆయుధం ఎక్కుపెట్టాలని జగన్ భావిస్తున్నారు. ఇది జగన్ ‘మాస్ కనెక్ట్’ వ్యూహాన్ని సూచిస్తుంది. ఈ పాదయాత్ర ద్వారా, ప్రజలతో భావోద్వేగ సంబంధాన్ని బలోపేతం చేయడంతోపాటు, ప్రతిపక్ష హయాంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను హైలైట్ చేయాలని జగన్ లక్ష్యంగా పెట్టుకున్నారు.జగన్ తన ప్రకటనలో సోషల్ మీడియా శక్తిని గుర్తించారు, దాన్ని ‘ఫోన్ ఆయుధం’గా పేర్కొన్నారు. ఈ రోజుల్లో సోషల్ మీడియా రాజకీయ ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తోంది. వైసీపీ సోషల్ మీడియా విభాగాన్ని బలోపేతం చేయాలని, అన్యాయాలను తక్షణం సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని జగన్ సూచించడం, ఆధునిక రాజకీయ వ్యూహంలో డిజిటల్ వేదికల ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ఈ వ్యూహం ద్వారా యువ ఓటర్లను, సోషల్ మీడియా యాక్టివిస్టులను ఆకర్షించి, పార్టీ సందేశాన్ని వేగంగా, విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని జగన్ భావిస్తున్నారు.జగన్ యువ నేతలతో సమావేశంలో ఈ ప్రకటన చేయడం కేవలం పాదయాత్ర గురించి మాత్రమే కాదు, పార్టీ భవిష్యత్ నాయకత్వాన్ని సిద్ధం చేయడంలో కూడా భాగమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. యువ నేతలను ఉత్సాహపరచడం, వారిని సోషల్ మీడియా యాక్టివిస్టులుగా మార్చడం ద్వారా, జగన్ రాజకీయంగా చురుకైన, డిజిటల్ యుగానికి అనుగుణమైన నాయకత్వాన్ని తయారు చేస్తున్నారు. ఈ వ్యూహం ద్వారా యువతలో వైసీపీ ఆకర్షణను పెంచడంతోపాటు, ఎన్నికల్లో కీలక ఓటరు వర్గాన్ని లక్ష్యం వ్యూహంగా పేర్కొంటున్నారు.

# వడ్రాంపల్లెలో పండుగలా సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమం






ప్రజల మద్దతు కూడగట్టుకుని ఇంటింటి ప్రచారం చేస్తున్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

**ఐరాల, జున్ 2 స్వర్ణ సాగరం**

ఐరాల మండలం, వడ్రాంపల్లె పంచాయతీ పరిధిలో సుపరిపాలనతో తొలి అడుగు ఇంటింటి కార్యక్రమం పండుగలా జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పూతలపట్టు నియోజకవర్గంలో బుధవారం నుండి ప్రారంభమైన సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రజల మద్దతు కూడగట్టుకుని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ కి ప్రజలు కర్పూర నీరాజనాలతో స్వాగతం పలుకుతున్నారు. మొదటగా మిట్టిండ్లు లో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ నాయుడు ఆధ్వర్యంలో ఊరి పొలిమేరలో అమ్మవారి విగ్రహానికి పూలమాలవేసి అమ్మవారికి పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. వడ్రాంపల్లె, దామరగుంట, మిట్టిండ్లు, లింగారెడ్డి యిండ్లు గ్రామాల్లో , ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, అమలులో ఉన్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. అనంతరం వడ్రాంపల్లె గ్రామంలో ప్రజల నుండి విన్నతులు స్వీకరించారు. గ్రామంలోని సమస్యలు అడిగి తెలుసుకుని త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తామరగుంట గ్రామంలో ఉన్న ఎంపీపీ పాఠశాలకి ఆకస్మికంగా చేరుకున్న ఎమ్మెల్యే మురళీమోహన్ విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యా స్థితిగతులపై ఆరా తీశారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో సంభాషిస్తూ ప్రభుత్వ సేవలు సకాలంలో అందుతున్నాయా అనే అంశంపై చర్చించారు. ప్రభుత్వం ప్రతి హామీని నెరవేరుస్తోందని, ప్రజల మద్దతుతోనే ఈ మార్పు సాధ్యమవుతుంది అని ఎమ్మెల్యే మురళీమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల అధ్యక్షులు హరిబాబు నాయుడు, మాజీ మండల అధ్యక్షులు గురిధర్ బాబు, ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి మోతుకూరి సోమశేఖర్ నాయుడు, పూర్ణచంద్రారావు, కాణిపాకం ఆలయ మాజీ చైర్మన్ మనీ నాయుడు, దేవాజి, శేషాద్రి నాయుడు, రాళ్లపల్లి సురేష్, నరసింహులు నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, మరియు మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# "తెలుగు భాషకు వన్నె తెచ్చిన ఉపాధ్యాయులు నాగరాజారావు"

## ఉద్యోగ విరమణ సన్మాన సభలో మహిళా ఉపాధ్యాయులు

**ఉలవపాడు స్వర్ణ సాగరం జూలై 2**



తెలుగు భాషకు వన్నెతెచ్చిన తెలుగు ఉపాధ్యాయులు ఏ కొల్లునాగరాజారావుఅనిచాకిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహిళా ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఆయన ఉద్యోగ విరమణ సన్మాన సభ సందర్భంగా వారు ఘనంగా సన్మానించి అభినందించారు.విధి నిర్వహణలో సహచర ఉపాధ్యాయులతో విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని వారు పేర్కొన్నారు.ఆయన ఎక్కడ పని చేసినప్పటికీ అందరి ఆదరాభిమానాలు పొందడం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు.సన్మానించిన వారిలో హెచ్ఎంజనార్ధన రావు తో పాటుఎం ఆదిలక్ష్మి విజయ సుమలత పద్మజమనోజ రమణమ్మజ్యోతి కళ్యాణి అన్నపూర్ణ లు ఉన్నారు

# రాష్ట్రంలో సంక్షేమ సుపరిపాలన విరాజిల్లుతుంది








## సంక్షేమం, అభివృద్ధికి పెద్ద పేట

## కురుగొండలో ఎమ్మెల్యే విజయశ్రీ కి టిడిపి సీనియర్ నేతదారా అంకయ్య ఘన స్వాగతం

## ఇంటింటికి ఎమ్మెల్యే పర్యటన

**స్వర్ణ సాగరం ఓజిలి జూలై 02:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలో సంక్షేమ సుపరిపాలన విరాజుల్లుతుందని ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఈశాన్యం మూలంగా ఉన్న ఓజిలి మండలం కురుగొండ గ్రామంలో సుపరిపాలన లో తొలి ఏడాది కార్యక్రమంను బుధవారం నిర్వహించారు. కురుగొండ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయశ్రీ, నెలవల సుబ్రహ్మణ్యం, మండల నాయకులు విజయకుమార్ నాయుడు, మధుసూదన్ రెడ్డి ఇతర నాయకులను శాలువాలు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. టిడిపి సీనియర్ నేత దారా అంకయ్య ఎమ్మెల్యే విజయ్ శ్రీ పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే విజయ్ శ్రీ ఎస్సీ ఎస్టీ బీసీ కాలనీలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ శ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలో సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్నాడని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు తదితర పింఛన్ లబ్ధిదారులకు దేశంలో ఎక్కడా లేనివిధంగా 4000, రూ.6 వేలు రూపాయలు పింఛన్లను అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వం కే దక్కుతుందన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు సిలిండర్లను పంపిణీ చేస్తామని చెప్పి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి కి ప్రజలంతా అండగా ఉండాలన్నారు. రాష్ట్రంలో పేద విద్యార్థులందరూ చదువుకోవాలని దృఢ సంకల్పంతో తల్లికి వందనం కార్యక్రమం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారన్నారు. ఎన్నికల సమయంలో తల్లికి వందనంలో ఇంటిలో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటున్న వారందరికీ 15 వేల రూపాయలు అందిస్తామని చెప్పి హామీ ఇచ్చారు. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లికి వందనం కార్యక్రమంలో ప్రతి ఇంటిలో ఎంత మంది విద్యార్థులు చదువుకుంటున్న వారందరికీ 15000 నగదు మంజూరు చేసిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వంకే దక్కిందని తెలియజేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ గా మారుస్తున్న మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి రాష్ట్ర ప్రజలు కృతజ్ఞతలు తెలియజేయాలని చెప్పారు. ఎన్నికల సమయంలో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చి పేద ప్రజలకు అండగా ఈ ప్రభుత్వం ఉంటుందని సూచించారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం లో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు.

**విజన్ ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపే సత్తా కలిగిన నాయకుడు విజన్ ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యమని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం తెలియజేశారు. కురుగొండ గ్రామంలో సుపరిపాలనుకు తొలి ఏడాది కార్యక్రమంలో భాగంగా బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నేత దారా అంకయ్య నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల అభివృద్ధికి పాటుపడుతుందని తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని గుర్తు చేశారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ నిరంతరం శ్రమిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుందని చెప్పారు. పేదల అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా నిరంతరం ఎంతో కష్టపడి పని చేస్తూ ఉన్నాడని సూచించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పసుపులేటి రమేష్, అబ్బర్వర్ శివప్రసాద్, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షుడు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, గుణ్ణం సేవా ట్రస్ట్ అధినేత గుణ్ణం మధుసూదన్ రెడ్డి, నాయకులు బచ్చల రవీందర్ రెడ్డి, కంకణాల సత్య వరప్రసాదరావు, పాడి వెంకటసుబ్బయ్య, షేక్ ఖలీల్ భాషా, కొండూరు సుబ్రహ్మణ్యం రాజు, కే శ్రీనివాసులు రెడ్డి, కొండూరు ఈశ్వర్ రాజు, అలిమిలి మల్లికార్జున్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, షేక్ రఫీ, అల్లా బక్షు, దాసరి నిరంజన్ కుమార్, చేని వెంకటేష్, కొండూరు పురుషోత్తమరాజు, భీమవరం ఉదయ్ కుమార్ , సగుటూరు ఆయకట్టు సంఘం అధ్యక్షుడు వేణు, వెంకటేశ్వర నాయుడు, శంకు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# డక్కిలి తెలుగు గంగ కాలువ వద్ద వృద్ధుడు మృతదేహం

**స్వర్ణసాగరం -వెంకటగిరి**



తిరుపతి జిల్లా డక్కిలి మండలం దేవుని వెల్లంపల్లికి వెళ్లే మార్గం మధ్యలో తెలుగు గంగ కాలువ బ్రిడ్జి ప్రక్కన వృద్ధుడు సుమారు(63) మృతి దేహం లభ్యమైంది,విషయం తెలుసుకున్న డక్కిలి ఎస్సై శివ శంకర్ రావు సంఘటన స్థలానికి చేరుకుని వృద్ధుడు సైదాపురం మండలం ,అనుమురాజు పల్లి గ్రామానికి చెందిన కె,రావేంద్ర రాజు గా గుర్తించడం జరిగింది.పోలీస్ కథనాలు మేరకు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# సీజనల్ వ్యాధులపై అవగాహన




## అత్తివరం ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

## అత్తివరం వైద్యాధికారి మోహన్ రంగ

**స్వర్ణ సాగరం ఓజిలి, జూలై 02:**

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని అత్తివరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ మోహన రంగ అన్నారు. మండల పరిధిలోని అత్తివరం అంగన్వాడి కేంద్రములో తల్లులకు స్టాప్ డయేరియా కార్యక్రమము పైన జింక్ మరియు ఓఆర్ఎస్ ప్రాధాన్యత మరియు చేతుల శుభ్రత గురించి బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మోహన్ రంగా మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కుష్ఠు వ్యాధి, క్షయ, డెంగ్యూ ఇతర సీజనల్ వ్యాధులపై న మరియు లింగ నిర్ధారణ పైన అవగాహన కల్పించారు. శరీరంపై స్పర్శ లేని మచ్చలు,పొడలు లావుగా మారిన నొప్పితో కూడిన నరాలు,బొడిపెలు నొప్పిలేని పుండ్లు,చెవి తమ్మెలు మందంగా మారి ఉండడం ముఖంపై నూనె రాసినట్లు జిడ్డుగా నిగనిగలాడే చర్మం ఉండడం మొదలైన లక్షణాలు ఉన్నట్లయితే కుష్ఠు వ్యాధి లక్షణాలుగా అనుమానించాలని వ్యాధి నిర్ధారణ కొరకు దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల్ని సంప్రదించాలని తెలిపారు. కుష్ఠువ్యాధిగా నిర్ధారణ జరిగితే ఖరీదైన మందులు మరియు శస్త్ర చికిత్సలు ఉచితంగా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. కుష్ఠు వ్యాధిగ్రస్థులకు ఉచితంగా ఎంసీఆర్ చెప్పులు పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. కుష్ఠ వ్యాధి లక్షణాలు ఉన్న వారు ఆరోగ్య కార్య కర్తలు మరియు ఆశ కార్యకర్తలకు వివరాలు తెలియ జేయాలని తెలిపారు. అలాగే స్టాప్ డయేరియా కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు కలుషితం అయ్యే అవకాశం ఉందని అటువంటి కలుషిత నీటిని తాగినట్లైతే డయేరియా వచ్చే అవకాశం ఉందన్నారు. నీటిని కాచి చల్లార్చి తాగాలని తెలిపారు. అలాగే కలుషిత నీరు వలన కలుగు రోగాలపై పాట రూపం లో తెలియ జేసారు. పరిసరాలలో నీరు నిలువ ఉన్నట్లైతే దోమలు వృద్ధి చెందుతాయని, దోమకాటు వలన మలేరియా, డెంగీ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. దోమలు పుట్టకుండా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని అనగా పరిసరాలలో ముఖ్యం గా కొబ్బరి చిప్పలు, టైర్లు,తొట్టెలు మొదలైన వాటి లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. అలాగే దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడడం, పచ్చివేపాకు పొగ వేసుకోవడం, కిటికీ లకు మెష్ లు బిగించు కోవడం వంటివి చేయాలని తెలిపారు. లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరమని అటువంటి చర్యలకు పాల్పడిన వారికి శిక్ష లుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్ డిప్యూటి డెమో, రాజేంద్ర ప్రసాద్ డిపిఎమ్ఓ రాజగోపాల్ ఎమ్పి హెచ్యిఓ, సుభాషిణి డిప్యూటి హెచ్యిఓ,శోభన కుమారి ప్రధానోపాధ్యాయులు, రూత్ వినయ సూపర్ వైజర్ జాన్సి రమణి కుసుమ కుమారి ఎ ఎన్ ఎమ్ ఆ ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాణిపాక అన్నదానంలో విస్తృత తనిఖీలు

## ఆలయ ఈవో పెంచల కిషోర్

**కాణిపాకం, జులై 2 స్వర్ణసాగరం**



కాణిపాకం అన్నదానం లో ఈవో విస్తృత తనిఖీలు.కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామివారి దేవస్థానం నిత్య అన్నదానం నందు తనిఖీ నిర్వహించిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , అన్నదానంలో భోజనం రుచి పై భక్తులను అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగింది, భక్తులకు ప్రతిరోజు ఇదే విధమైన రుచికరమైన భోజనం అందించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో అన్నదానం ఏఈఓ ఎస్ వి కృష్ణారెడ్డి, ఈ ఈ వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏ.పి.సియం చంద్రబాబుకి స్వాగతం పలికిన..



## -చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**కుప్పం: (శ్రీరంగరాజపురం): స్వర్ణ సాగరం:( జూలై 2)**

రెండు రోజుల పర్యటన నిమిత్తం కుప్పానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శాంతి పురం మండలం, కడపల్లెలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సాదర స్వాగతం పలికారు.అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సి.యం.నారా చంద్రబాబు నాయుడుతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నిత్య కృషీవలుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అని , ఆయన సారథ్యంలో పని చేయడం చాలా ఆనందంగా ఉందని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం శ్రీ చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన సంస్కరణలు ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారుస్తామని ఎంపీ అన్నారు.కుప్పాన్నీ ప్రపంచ చిత్ర పటంలో నిలిపిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో తాను కూడా చిత్తూరు పార్లమెంటు సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు ఎంపీ అన్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఎంపీ నిధులతో అభివృద్ధికి రూపకల్పన చేస్తానని ఆమె ఇచ్చారు. కేంద్రం నిధులతో చెరువులకు కాలువల అనుసంధానం, రహదారుల రూపకల్పనకు ఉపయోగిస్తానని ఎంపీ తెలిపారు. ఎంపీగా తన బాధ్యతలు నిర్వహిస్తానని, నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపి తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోవిందపల్లి గ్రామంలో జోరుగా వానపాముల స్మగ్లింగ్





### వేల రూపాయలకు వానపాములను రొయ్యల పరిశ్రమలకు తరలింపు

### వన్యప్రాణ విభాగ అధికారులు స్పందించి స్మగ్లర్లపై చర్యలు తీసుకోవాలి

### పెద్ద గోవింద పల్లి గ్రామ ప్రజలు

కోట మండలం పెద్ద గోవిందపల్లి గ్రామంలోని కొంతమంది సముద్రపు ఉప్పు కాలువ అంచున సమృద్ధిగా దొరికే పర్యావరణానికి ఎంతో మేలు చేసే వానపాములను కూలీలచే అక్రమంగా లోడించి రొయ్యల పరిశ్రమలకు అమ్ముకుంటూ రోజుకు వేల రూపాయలు గడిస్తున్నారు.ఉప్పు కాలువలో దొరికే సహజ సంపద అయిన వానపాములు సుమారు అరమీటరు వరకు ఉంటాయి.పైగా సమృద్ధిగా దొరుకుతాయి.వీటిని రొయ్యల పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. రొయ్యల వృద్ధి కోసం తల్లి రొయ్యకు ఆహారం కోసం ఇవి బాగా ఉపయోగపడతాయి.దాంతో గోవిందు పల్లి గ్రామానికి చెందిన కొంతమంది తీర ప్రాంతాలలో వాన పాములను జల్లించేస్తున్నారు. తవ్విన ఈ వానపాములను వానపాముల స్మగ్లర్లు గోవిందపల్లి గ్రామం నుండి ద్విచక్ర వాహనముల ద్వారా ముత్తుకూరు మండలంలోని రొయ్యల పరిశ్రమలకు కేజీ 3000 రూపాయలు నుండి 4000 రూపాయల లెక్కన అమ్మి రోజుకు వేల రూపాయలు గడిస్తున్నారని, పర్యావరణానికి ఎంతో మేలు చేస్తే ఈ వానపాముల స్మగ్లర్లపై సంబంధిత వన్యపాణి విభాగ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# "ప్రశాంతమ్మామీ సేవలు" అమోఘమమ్మా"



### వైద్యశాల నుంచి సురక్షితంగా కోలుకున్న గిరిజన బాలిక

### ఎమ్మెల్యే కృషికి ప్రశంసలు గుప్పించిన టిడిపి నేతలు

**ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూలై 2**

మండలం లోని కుడితిపాలెం కాకర్ల దిబ్బ గిరిజన కాలనీలో గాయపడిన గిరిజన బాలిక ఆరోగ్య సంరక్షణ విషయంలో తన వంతు సేవలందించిన శాసన సభ్యురాలు ప్రశాంతి రెడ్డి కృషిని సేవలనుమండల టిడిపి అధ్యక్షులు ఏ కొల్లుపవన్ రెడ్డితోపాటు టిడిపి నేతలు దువ్వూరు కళ్యాణ రెడ్డి కోడూరు కమలాకర్ రెడ్డితదితర నేతలు ప్రశంసించారు.గత నెల 21వ తేదీ కుటుంబీకుల ఆటవిక చేష్టలకు తీవ్రంగా గాయపడిన మైనర్ బాలిక ఉదంతం నియోజకవర్గంలో కలకలం రేపింది. ఈ విషయంతెలుసుకున్న కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెంటనే స్పందించి మొదట బాలికను ఇందుకూరుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది మెరుగైన వైద్యం కోసం అపోలో వైద్యశాలలో చేర్పించి తన సేవా ట్రస్టు ద్వారా బాలికకు చికిత్స అందించడం తో ఆ బాలిక సురక్షితంగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో బయటపడింది. ఆ బాలికను బుధవారం వైద్యశాల నుంచి ఎమ్మెల్యే స్వయ పర్యవేక్షణలో వైద్యశాల నుంచి పంపించడం జరిగింది శాసన సభ్యురాలు ఈ బాలిక విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు ఆరోగ్య సంరక్షణ విషయంలో నిత్యం వైద్యులతో సంప్రదిస్తూ చికిత్స అందించడం పట్ల మండల టిడిపి నేతలు స్థానిక ప్రజలుశాసన సభ్యురాలికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. శాసన సభ్యురాలిగా నియోజకవర్గ ప్రజల స్థితిగతులను అవసరాలను గుర్తించడంతోపాటు గిరిజన బాలిక సంఘటన తెలిసిన వెంటనే స్పందించడాన్ని వారు స్వాగతించారు గిరిజన బాలికకు అవసరమైన విద్య ఇతర అవసరాలను నెరవేరుస్తానని చెప్పడం ఎమ్మెల్యే సేవా తత్పరతకు నిదర్శనమని మండల టిడిపి నేతలు కార్యకర్తలు కొనియాడుతున్నారు మొత్తం మీద గిరిజన బాలిక ఆరోగ్యంతో సురక్షితంగా ఉండడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# రాజకీయ ప్రచారం మొదలు పెట్టిన చోటనే సుపరిపాలన తొలి అడుగు..







### ఎన్నికల సమయంలో ప్రచార రథం పై తిరిగితేనే బ్రహ్మరథం పట్టారు...

### ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ప్రశాంతముకు బ్రహ్మరథం.

### ఎన్నికల ప్రచారం ఎక్కడినుండిప్రారంభించానో అక్కడినుండే సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి...

**విడవలూరు, స్వర్ణ సాగరం జులై 2 :**

మండలంలోని రామచంద్రపురం, రామతీర్థం గ్రామంలో సుపరిపాలన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలను ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా పలకరించి అభివృద్ధి గురించి వివరించి సమస్యలు తెలుసుకున్నారు. ప్రశాంతమ్మ పలకరింపుతో తీరప్రాంతాల ప్రజలు పరవశించిపోయారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. గ్రామంలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తారని వారికి హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రచార రథంపై తిరిగినందుకే ప్రజలు బ్రహ్మంథం పట్టి అత్యధిక మెజారిటీ అందించారు అన్నా రు. ఇంటింటికి ఎన్నికల సమయంలో తిరగలేకపోయానని ఇప్పుడు తిరిగే భాగ్యం కలిగిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా తల్లికి వందనం గ్రామాలలో రోడ్లు మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పదికాలు ప్రవేశపెట్టి సుపరిపాలన అందిస్తున్న చంద్రబాబు పాలన బాగుందని ప్రజలు మంచి ప్రభుత్వం అని అనటం ఎంతో సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఆవుల వాసు,ఉప్పాల వెంకటరమణయ్య, తాత రమేష్, మాడ నరేంద్ర,ఉప్పాల సీనయ్య స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాది ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే సంక్షేమ ప్రభుత్వం...

### ఓర్వలేకే.. వైకాపా.., కూటమి ప్రభుత్వం పై పసలేని ఆరోపణలు చేస్తోంది

### అసత్య ప్రచారాలు చేసే వైసిపి నేతల విమర్శలను సమర్థంగా తిప్పి కొట్టండి

### మంచి చేసే ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించండి

### ప్రజల కష్టాలను తెలుసుకునేందుకే... ఇంటింటికి టిడిపి...

### -చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు

### - ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

**పలమనేరు (శ్రీరంగరాజపురం) స్వర్ణ సాగరం: (జూలై 2)**

ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే సంక్షేమ కూటమి ప్రభుత్వమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న ప్రగతిని చూసి ఓర్వలేకనే.. వైకాపా.. చిత్తశుద్ధితో పని చేస్తున్న కూటమి ప్రభుత్వం పై పసలేని ఆరోపణలు చేస్తోందని.., పనికట్టుకుని అసత్య ప్రచారాలు చేసే వైసిపి నేతల విమర్శలను సమర్థంగా తిప్పి కొట్టాలని వారు టీడీపీ శ్రేణులుకు పిలుపునిచ్చారు.



సుపరిపాలనలో తొలి అడుగు..., ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్య కమాన్ని బుధవారం పలమనేరు నియోజకవర్గం, వి.కోట మండలం, పడిగాల కుప్పం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వి.కోట మండలాధ్యక్షుడు రంగనాథన్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సమావేశానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి..ముఖ్య అతిథులుగా హాజరు కాగా..., టిడిపి చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సి.ఆర్.రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏ.యస్.మనోహర్..,చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత.., అతిథులుగా పాల్గొన్నారు.

ముందుగా వారంతా... పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజా ప్రతినిధిగా ఆయన ప్రజలకు అందిస్తున్న సేవలను వారు ఈ సందర్భంగా కొనియాడారు.

ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ... 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు పరచిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపిందని చెప్పారు. ఈ నేపథ్యంలో చిత్తూరు పార్లమెంటును పారిశ్రామిక హబ్గా తీర్చిదిద్దడమే తమ ముందున్న ప్రథమ కర్తవ్యమన్నారు.ఐతే...తమ మనుగడ కోసం వైసిపి..ప్రజాభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మా మంచి ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తే ప్రజలు సహించరని.., భవిష్యత్తులో వైకాపాకు బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారని వారు తెలిపారు. ఇప్పటి వరకు తాము చేసిన మంచి పనులను ప్రజానికానికి వివరించేందుకే.. సుపరిపాలనలో తొలి అడుగు.., ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు వివరించారు. అదే సమయంలో ప్రజల ఇబ్బందులు తెలుసుకొని వారికి అండగా నిలిచేందుకు.. తాము సైతం ప్రజలతోపాటే ఉంటామని ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఉద్ఘాటించారు

# సుపరిపాలనలో తొలి అడుగు.., ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ, దగ్గు మల్ల

### ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

**చిత్తూరు (శ్రీరంగరాజపురం) స్వర్ణ సాగరం (జూలై 2)**

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగును.., బుధవారం చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని ఒకటవ వార్డు, యం.అగ్రహారంలో ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, గారు చిత్తూరు ఎమ్మెల్యే శ్రీ గురజాల జగన్ మోహన్ గారు ...ముందుగా దొడ్డి పల్లెలోని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను ఆవిష్కరించిన ఎంపీ.., ఎమ్మెల్యేలు...యం.అగ్రహారంలో సుపరిపాలనలో తొలి అడుగు.., ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు, చిత్తూరు ఎమ్మెల్యే శ్రీ గురజాల జగన్ మోహన్ గారు,ఘన స్వాగతం పలికిన యం.అగ్రహారం తెలుగు తమ్ముళ్లు.., ఆ ప్రాంత ప్రజలు... కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన పై సంతృప్తితో పాటు హర్షం వ్యక్తం



చేసిన యం.అగ్రహారం ప్రజానీకం...ఇంటింటికీ టిడిపి కార్యక్రమంలో భాగంగా యం.అగ్రహారంలోని ప్రతి గడప కెళ్ళి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను ప్రజలకందిస్తూ.. ప్రజలతో ఆప్యాయంగా పలకరిస్తూ.., కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజానికానికి వివరించిన ఎంపీ, ఎమ్మెల్యేలు...

కేంద్ర ప్రభుత్వం సహకారంతో.. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ., రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు గారి నేతృత్వంలో.. ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథం వైపు పయనిస్తుందన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు , చిత్తూరు ఎమ్మెల్యే శ్రీ గురజాల జగన్ మోహన్

అర్హులైన ప్రతిఒక్కరికీ.. సూపర్ సిక్స్ పథకాలను చేరువచేస్తున్నాం... పేదలు లేని సమాజ స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం..మనది మాటలు ప్రభుత్వం కాదు...చేతుల ప్రభుత్వం...అభివృద్ధి, సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నామన్న ...చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు...చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గారు..ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న..చిత్తూరు పార్లమెంటు టిడిపి జిల్లా అధ్యక్షుడు సి.ఆర్.రాజన్ , మాజీ ఎమ్మెల్సీ దొరబాబు , నగర కార్పొరేషన్ మేయర్ కుమారి అముద , చూడా ఛైర్పర్సన్ శ్రీమతి కఠారి హేమలత గారు, టీడీపీ సీనియర్ నేత కాజూరి బాలాజీ, తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీధర్ నాయుడు పుట్టినరోజు వేడుకలు

### కార్యక్రమంలో శ్రీధర్ నాయుడు మిత్ర బృందం

**కాణిపాకం జులై 2 స్వర్ణసాగరం**

కాణిపాకం శ్రీధర్ నాయుడు జన్మదిన వేడుకలు. కాణిపాకం హరి యాదవ్ ఆధ్వర్యంలో శ్రీధర్ నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, మొదటగా శ్రీధర్ నాయుడు దంపతులు శ్రీ వరిసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకుని అనంతరం హరి యాదవ్ ఏర్పాటుచేసిన పుట్టినరోజు వేడుకలు కార్యక్రమంలో శ్రీధర్



నాయుడు దంపతులు పాల్గొన్నారు, కేక్ కట్ చేసి కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ పంచిపెట్టారు, పుట్టినరోజు వేడుకలకు హాజరైన హరి యాదవ్ మిత్రబృందం, వెంకటేష్ యాదవ్ ,ప్రవీణ్ ,దయ, లోకనాథం తదితరులు పాల్గొని దుశ్శాలువతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు శ్రీధర్ నాయుడుకు తెలియజేశారు.

# మానమాలలో సుపరిపాలన కు తొలిఅడుగు కార్యక్రమం గ్రాండ్ సక్సెస్





**తొలి ఏడాదిలో కూటమి ప్రభుత్వం విజయం సాధించింది.**

**ప్రజల్లో చైతన్యం నింపడం కోసమే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం**

**సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమంకు మానమాలలో ప్రజల్లో విశేష స్పందన, ఆదరణ.**

**టిడిపి మండల ఉపాధ్యక్షుడు దువ్వూరు శ్రీనివాసరెడ్డి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చేని వెంకటేష్.**

స్వర్ణ సాగరం ఓజిలి జూలై 02:

తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంకు ప్రజల నుంచి విశేష స్పందన ఆదరణ లభిస్తుందని తెలిపారు. మండలంలోని మానమాల గ్రామంలో సుపరిపాలన కు తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే బుధవారం పాల్గొన్నారు. తొలుతగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయ శ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం స్థానిక టిడిపి ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చేని వెంకటేష్ లు ఘనంగా శాలువాలతో సన్మానించి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ ఈ రోజు నుంచి నెల రోజుల పాటు సాధారణ కార్యకర్త స్థాయి మొదలుకొని ముఖ్యమంత్రి స్థాయి వరకు ప్రతి ఒక్కరు సుపరిపాలన కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వెళ్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాల్గవసారి ముఖ్యమంత్రిగా తొలి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం కు తెలుగుదేశం పార్టీ శ్రీకారం చుట్టిందన్నారు.

తొలి ఏడాదిలో రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను, భవిష్యత్తులో అమలు చేయబోయే పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకోనున్నామని తెలిపారు. సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం కు విశేష ఆదరణ లభిస్తోందన్నారు. ప్రజలు సంతోషంగా స్వాగతిస్తూ, జేజేలు కొడుతూ ముందుకు వస్తున్నారని చెప్పారు.సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం ద్వారా తమ వద్దకు వచ్చిన నాయకుల దృష్టికి ప్రజలు స్థానిక సమస్యలను తెస్తున్నారని, వాటిని పరిష్కరించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రజల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని సూచించారు.

ఎన్నికల హామీలు ఇచ్చిన ప్రతి ఒక్కటి ముఖ్యమంత్రి అమలు చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. మానమాల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు టిడిపి నాయకులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, చేని వెంకటేష్ లను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, గుణ్ణం సేవా ట్రస్ట్ అధినేత గుణ్ణం మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకులు కంకణాల సత్య వరప్రసాదరావు, పాడి వెంకటసుబ్బయ్య, దారా అంకయ్య, షేక్ ఖలీల్ భాషా, కొండూరు సుబ్రహ్మణ్యం రాజు, చేని దామోదర్, కార్తీక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై జూలై 3 బంద్

బుచ్చిరెడ్డిపాలెం స్వర్ణ సాగరం జూలై 2

బుచ్చిరెడ్డిపాలెం స్థానిక ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై 3గురువారం బంద్ నిర్వహిస్తున్నట్లుప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు పేర్కొన్నారు. ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం . అర్హులైనప్రతి విద్యార్థికి . తల్లికి వందనం అందజేసినందుకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కోవూరు నియోజకవర్గ శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి 16 పాఠశాలల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మా ప్రైవేట్ పాఠశాలలకు అనేక సమస్యలు ఉన్నాయి ముఖ్యంగా .12,1%జ%. ప్రవేశాలపై మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ గత మూడు సంవత్సరాల నుంచి విద్యార్థుల బకాయిలను చెల్లించలేదు ఈ సంవత్సరం కూడా ప్రవేశాలను బలవంతంగా మాపై రుద్దుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఒక్కొక్క విద్యార్థికి ఒకటవ తరగతి నుండి 5 వరకు 45000 ఖర్చు పెడుతున్నది ప్రభుత్వం,. ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు 90000 కలిసి పెడుతున్న అలాంటిది మాకు కేవలం అర్బన్ లో 8000 రూరల్ 6500 ఇస్తారని చెప్పి ఇప్పటికీ మూడు సంవత్సరాల నుంచి ఇవ్వలేదు ప్రతి పాఠశాలలో పాతికమంది ఉచితంగా చదువుతున్నారు ఇది ఎంతవరకు న్యాయం. అలాగే ప్రతిరోజు విపరీతమైనటువంటి యాప్ అధికారుల వైపు నుంచి మాకు ఒత్తిడి వస్తుంది మా దగ్గర పనిచేసేటువంటి ఉద్యోగస్తులు ఉపాధ్యాయులు సాయంకాలం ఐదు గంటల తర్వాత వెళ్ళిపోతారు అయినా రాత్రి 8 గంటలకి 10 గంటలకు పూర్తి చేయాలని చెప్పి విపరీతమైన ఒత్తిడి చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు అక్కడ మీకు వైపు నుంచి ఎలాంటి సహకారం విద్యాశాఖ నుంచి మాకు అందటం లేదు. అందుకు నిరసనగా మేము రేపు స్వచ్ఛందంగా బంద్ చేస్తున్నాము. మా సమస్యల్ని ప్రభుత్వం పరిష్కరించి విద్యలో 45% ప్రైవేటు



పాఠశాల విద్యార్థులు ఈ రాష్ట్రంలో చదువుతున్నారు వారందరికీ న్యాయం చేయవలసిందిగా ఈ సందర్భంగా మేము ప్రభుత్వాన్ని విద్యాశాఖ మంత్రిని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు రామసుబ్బారెడ్డి కార్యదర్శి మల్లేశ్వర్ రెడ్డి నేలనూ తల శ్రీధర్,. బుచ్చి నగర అధ్యక్షులు ఆ యొక్క ప్రసాదు మున్నా రవి శ్రీనివాస్ కార్పొరేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇతర . కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

# "ఉత్సాహభరితంగా తెల్లగుండ్లపల్లె గ్రామంలో సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమం.."




**"ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం : పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్.."**

స్వర్ణసాగరం తవణంపల్లె జులై-2

సుపరిపాలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "సుపరిపాలనతో తొలి అడుగు" ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని "పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్" తిరుగులేని అపార ప్రజా స్పందనతో ముందుకు తీసుకెళ్తున్నారు. ఇందులో భాగంగా తవణంపల్లె మండలం, తెల్లగుండ్లపల్లె గ్రామంలోకి ఎమ్మెల్యే మురళీమోహన్ విచ్చేసిన సందర్భంగా మండల నాయకులు, ప్రజలు గజమాలలు వేసి, దుశ్శాలువులతో ఘనంగా సత్కరించారు. మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం తెల్లగుండ్లపల్లె పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో పర్యటించిన ఆయన ఇంటింటికి వెళ్లి, కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు అందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజల మద్దతే కూటమి ప్రభుత్వం బలమని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ ప్రజల ముందే చెప్పేందుకు ఈ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నాం" అని ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం పరిశీలకులు బొమ్మన శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, తవణంపల్లె మండల అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్ నాయుడు, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ నాయుడు, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, ఐరాల మాజీ మండల అధ్యక్షులు గిరిధర్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ నాయుడు, సునీల్ కుమార్ చౌదరి మరియు మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# కమ్మ గుట్టపల్లిలో పండుగలా సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమం.."



ప్రజల మద్దతు కూడగట్టుకుని ఇంటింటి ప్రచారం చేస్తున్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్.ప్రతి కుటుంబాన్ని కలిసి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాల అమలును వివరిస్తున్న ఎమ్మెల్యే.

పూతలపట్టు స్వర్ణ సాగరం జూలై 2



పూతలపట్టు నియోజకవర్గం, పూతలపట్టు మండలం కమ్మ గుట్టపల్లి పంచాయతీ పరిధిలో "సుపరిపాలనతో తొలి అడుగు" ఇంటింటి కార్యక్రమం పండుగలా జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకూ పూతలపట్టు నియోజకవర్గంలో బుధవారం నుండి ప్రారంభమైన సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రజల మద్దతు కూడగట్టుకుని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ కి ప్రజల కర్పూర నీరాజనాలతో స్వాగతం పలుకుతున్నారు. కమ్మ గుట్టపల్లిలో ప్రతి ఇంటికి వెళ్ళి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, అమలులో ఉన్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. అనంతరం గ్రామంలో ప్రజల నుండి విన్నతులు స్వీకరించారు. గ్రామంలోని సమస్యలు అడిగి తెలుసుకుని త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి హామీని నెరవేరుస్తోందని, ప్రజల మద్దతుతోనే ఈ మార్పు సాధ్యమవుతుంది" అని ఎమ్మెల్యే మురళీమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు మండల అధ్యక్షుడు దొరబాబు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వడ్రాంపల్లెలో పండుగలా సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమం




**ప్రజల మద్దతు కూడగట్టుకుని ఇంటింటి ప్రచారం చేస్తున్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్**

ఐరాల, జున్ 2 స్వర్ణసాగరం

ఐరాల మండలం, వడ్రాంపల్లె పంచాయతీ పరిధిలో సుపరిపాలనతో తొలి అడుగు ఇంటింటి కార్యక్రమం పండుగలా జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పూతలపట్టు నియోజకవర్గంలో బుధవారం నుండి ప్రారంభమైన సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రజల మద్దతు కూడగట్టుకుని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ కి ప్రజలు కర్పూర నీరాజనాలతో స్వాగతం పలుకుతున్నారు. మొదటగా మిట్టిండ్లు లో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ నాయుడు ఆధ్వర్యంలో ఊరి పొలిమేరలో అమ్మవారి విగ్రహానికి పూలమాలవేసి అమ్మవారికి పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. వడ్రాంపల్లె, దామరగుంట, మిట్టిండ్లు, లింగారెడ్డి యిండ్లు గ్రామాల్లో , ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, అమలులో ఉన్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. అనంతరం వడ్రాంపల్లె గ్రామంలో ప్రజల నుండి విన్నతులు స్వీకరించారు. గ్రామంలోని సమస్యలు అడిగి తెలుసుకుని త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.




తామరగుంట గ్రామంలో ఉన్న ఎంపీపీ పాఠశాలకి ఆకస్మికంగా చేరుకున్న ఎమ్మెల్యే మురళీమోహన్ విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యా స్థితిగతులపై ఆరా తీశారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో సంభాషిస్తూ ప్రభుత్వ సేవలు సకాలంలో అందుతున్నాయా అనే అంశంపై చర్చించారు. ప్రభుత్వం ప్రతి హామీని నెరవేరుస్తోందని, ప్రజల మద్దతుతోనే ఈ మార్పు సాధ్యమవుతుంది అని ఎమ్మెల్యే మురళీమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల అధ్యక్షులు హరిబాబు నాయుడు, మాజీ మండల అధ్యక్షులు గురిధర్ బాబు, ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి మోతుకూరి సోమశేఖర్ నాయుడు, పూర్ణచంద్రారావు, కాణిపాకం ఆలయ మాజీ చైర్మన్ మనీ నాయుడు, దేవాజి, శేషాద్రి నాయుడు, రాళ్లపల్లి సురేష్, నరసింహులు నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, మరియు మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతు సమస్యల పరిష్కారం కోసం ఏపీ రైతు సంఘం డిమాండ్



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

ఎక్కడ: శ్రీకాళహస్తి మండలం, రెడ్డిపల్లి గ్రామం ఎప్పుడు: ఈరోజు 02/07/2025

ఎవరు: ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు రామానాయుడు, సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, రూరల్ మండల కార్యదర్శి మంచల శివకుమార్, ఏర్పేడు సిపిఐ పార్టీ నాయకులు రమేష్, రైతు సంఘం నాయకులు మల్లీశ్వరయ్య, వెంకటయ్య, చెంచయ్య తదితరులు.

ముఖ్య డిమాండ్లు: చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి. గిట్టుబాటు ధర కల్పించాలి. వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలి. సబ్సిడీతో యంత్ర పరికరాలు అందించాలి. ఎరువుల కొరత తీర్చాలి. సబ్సిడీ విత్తనాలు అందించాలి.రైతులతో సమావేశం ఏర్పాటు చేసి, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# శ్రీకాళహస్తి డిపో అద్భుత ప్రగతి



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

తేదీ: 20 జూన్ 2025శ్రీకాళహస్తి డిపో 20 జూన్ 2025 నాడు ?6.10 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసి అద్భుతమైన ప్రగతిని సాధించింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే గణనీయమైన వృద్ధి. డిపో 84.37% ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్) సాధించింది, ఇది సామర్థ్యం మరియు ప్రయాణీకుల డిమాండ్ మధ్య సమతుల్యతను సూచిస్తుంది.

విజయానికి కారణాలు: మెరుగైన సేవలు: ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా డిపో ఆదాయం పెరిగింది. పెరిగిన ప్రయాణీకుల సంఖ్య: ప్రయాణీకుల సంఖ్య పెరగడం వల్ల ఆదాయంలో గణనీయమైన వృద్ధి కనిపించింది.

సిబ్బంది అంకితభావం: డిపో సిబ్బంది అంకితభావం మరియు కృషి ఈ విజయానికి కీలకం.డిపో మేనేజర్ సిబ్బంది కృషిని ప్రశంసించారు మరియు భవిష్యత్తులో కూడా ఇదే పనితీరును కొనసాగించాలని ప్రోత్సహించారు. ఈ విజయం సంస్థ యొక్క ఆర్థిక స్థిరత్వానికి దోహదపడుతుంది మరియు మెరుగైన ప్రజా రవాణా సౌకర్యాలను అందించడంలో సహాయపడుతుంది. శ్రీకాళహస్తి డిపో యొక్క ఈ అద్భుతమైన ప్రగతిని ప్రయాణీకులు మరియు స్థానిక ప్రజలు మెచ్చుకున్నారు.

# మామిడి రైతులు రోడ్లపై కన్నీరు కారుస్తుంటే పట్టించుకపోవడం దారుణం ..?



## -ఎయిట్ ప్లస్ ఫోర్ అమలు ఎక్కడ??
## -మే నెలలోనే ఫ్యాక్టరీ యాజమాన్యాలతో చర్చలు జరుపుంటే నేడు ఈ దుస్థితి వచ్చేది కాదు

గంగాధర్ నెల్లూరు: (శ్రీరంగరాజపురం) స్వర్ణ సాగరం:(జూలై 2)

ప్రభుత్వం రైతులను ఆదుకొని గిట్టుబాటు ధర కల్పించి,నష్టపరిహారం చెల్లించాలి జీడి నెల్లూరు లోని జైన్ మామిడి గుజ్జు కర్మాగారం వద్ద మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, నియోజకవర్గ ఇన్చార్జి కృపాలక్ష్మి డిమాండ్ చేసారు.మామిడి రైతుల కన్నీళ్లు పెడుతుంటే ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి కష్టాలు పెడుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి కృపా లక్ష్మి మండిపడ్డారు. గంగాధర నెల్లూరు మండల కేంద్రంలోని జైన్ మామిడి గుజ్జు పరిశ్రమ వద్ద బుధవారం ఫ్యాక్టరీ ఎదుట కిలోమీటర్ల మేర మామిడి ట్రాక్టర్లతో నిలుచున్న రైతులతో మాట్లాడి ,వారి కష్టాలను తెలుసుకున్నారు. అక్కడ ఉన్న రైతులు మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామికి, కృపా లక్ష్మికి ప్రభుత్వం తమను పెడుతున్న ఇబ్బందిని, రైతుల పడుతున్న కష్టాలను వివరించారు. ప్రభుత్వం జూన్ 7వ తేదీ ఫ్యాక్టరీ యాజమాన్యాలతో చర్చలు జరుపగా ఎయిట్ ప్లస్ ఫోర్ అమ్ములు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ నెల్లూరు కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ వెంకట్ రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రిని కలిసిన యువ నాయకుడు పవన్ ప్రసాద్



## మాజీ సీఎం దృష్టికి నియోజకవర్గ సమస్యలు

శ్రీరంగరాజపురం :స్వర్ణ సాగరం: (జూలై 2)

మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ , 49 కొత్తపల్లి మిట్ట గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ డి.వి డిల్లెయ్య కుమారుడు పవన్ ప్రసాద్ మాజీ ముఖ్యమంత్రి నివాసంలో కలిశారు. బుధవారం విజయవాడలోని తాడేపల్లి నివాసంలో ఆయనకు సాలువ కప్పి సన్మానం చేశాడు. నియోజకవర్గం లోని సమస్యలు, సోషల్ మీడియా, కూటమి ప్రభుత్వం పనితీరుపై పనితీరును ఆయన దృష్టికి తీసుకెళ్లారు రాబోయే రోజుల్లో వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గ అభివృద్ధికి చేయూత అందిస్తామని తెలియజేసినట్లు మీడియాకు తెలిపారు.

# సత్యవేడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా కూరపాటి శంకర్ రెడ్డి?



తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా కూరపాటి శంకర్ రెడ్డి నియమితులు కానున్నట్టు సమాచారం.ఈ మేరకు నేడో,రేపో రాష్ట్ర టిడిపి హైకమాండ్ అధికారికంగా ప్రకటన చేసే అవకాశాలు ఉన్నట్టు తెలిసింది.సత్యవేడు మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన కూరపాటి శంకర్ రెడ్డి ప్రస్తుతం హైదరాబాదుకు చెందిన కేఎన్ఆర్ కన్స్ట్రక్షన్ వైస్ ప్రెసిడెంట్గా కొనసాగుతున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో శ్రీకాళహస్తి సీటు కోసం ప్రయత్నాలు చేసిన రాజకీయ పరిణామాలు కారణంగా టిడిపి అధినేత , ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వేరే పదవి ఇస్తానని సద్ది చెప్పడంతో తప్పుకున్నారు.ఈ క్రమంలోనే తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మన్గా కూరపాటి శంకర్ రెడ్డి ఖరారు అయినట్టు ప్రచారం జరిగింది.కానీ అప్పట్లో కూడా రాజకీయ పరిస్థితులు వల్ల తుడా చైర్మన్ పదవి వేరొకరికి దక్కింది.అదే సమయంలో సత్యవేడు నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యేగా కొనసాగుతున్న కోనేటి ఆదిమూలంపై ఓ మహిళ చేసిన లైంగిక ఆరోపణకు సంబంధించిన కొన్ని వీడియోలు మీడియా ముందుకు రావడం,అవి టెలికాస్ట్ జరగడంతో దీన్ని టిడిపి హైకమాండ్ తీవ్రంగా పరిగణించింది.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు టిడిపి రాష్ట్ర హైకమాండ్ స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై పార్టీ నుంచి సస్పెండ్ చేయడం చక,చక జరిగిపోయింది.ఈ పరిణామాల నేపథ్యంలో అప్పటినుంచి నియోజకవర్గంలో అధికార అనిచ్చితి కొనసాగుతోంది.

మరోపక్క టిడిపి నియోజకవర్గ పరిశీలకులుగా కొనసాగిన చంద్రశేఖర్ నాయుడు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటూ వచ్చారు.అయితే దీనిపై మింగుడు పడని స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పరిశీలకులపై పరోక్షగా ధ్వజమెత్తిన విషయం తెలిసిందే.

ఇవన్నీ కూడా ఇంటెలిజెన్స్,పార్టీ పరంగా కూడా సమాచారం రాష్ట్ర కమాండ్కు చేరడం,ఇటీవల జరిగిన రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి లోకేష్ సత్యవేడు పర్యటనలోను నియోజకవర్గంలో కొనసాగుతున్న అనిచ్చితి,కుంటుపడుతున్న అభివృద్ధి అభివృద్ధి తదితర అంశాలను కొందరు టిడిపి నేతలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.దీని కన్నీటికి ఫుల్ స్టాప్ పెట్టి అభివృద్ధిని పట్టా లెక్కించడానికి,అనిచ్చితిని తొలగించాలన్న ఉద్దేశంతో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బాధ్యతలను కూరపాటి శంకర్ రెడ్డికి అప్పగించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనల మేరకు రాష్ట్ర టిడిపి అదినాయకత్వం నిర్ణయించినట్టు సమాచారం.దీనిపై ఇప్పటికే ఇటు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం,అటు కూరపాటి శంకర్ రెడ్డితో రాష్ట్ర నాయకులు చర్చించినట్లు తెలిసింది.పాలనా పరంగా,పార్టీ వ్యవహారాల్లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంతో సమన్వయం చేసుకుంటూ,కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే కూరపాటి శంకర్ రెడ్డికి దిశా నిర్దేశం చేసినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.ఇన్చార్జి బాధ్యతలను చేపట్టనున్న కూరపాటి శంకర్ రెడ్డికి సత్యవేడులో కొత్తమారికుప్పం, కొల్లడం,రేపల్లెవాడ,చెన్నేరి తదితర ప్రాంతాల్లో ఉన్న బంధు వర్గాలతో సత్సంబంధాలు ఉన్నాయి. పైగా ప్రస్తుత ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంతో కూడా కూరపాటి శంకర్ రెడ్డికి కూడా సత్సంబంధాలు కొనసాగిస్తున్నట్టు సమాచారం.ఏదేమైనా ఇకనైనా నియోజవర్గంలో కొనసాగుతున్న అనిచ్చితి తొలగి అభివృద్ధిలో పరుగులు పెట్టించాలని స్థానికుల అభిప్రాయపడుతున్నారు.

# పలగాటి భాస్కర్ రెడ్డిని ఘనంగా సత్కరించిన దువ్వూరు జనార్ధన్ రెడ్డి





కోట స్వర్ణసాగరం జూలై 2

కోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పలగాటి భాస్కర్ రెడ్డిని బుధవారం కొక్కుపాడులోని ఆయన నివాసంలో ప్రముఖ పారిశ్రామికవేత్త దువ్వూరు జనార్దన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బాలసంచా వేడుకలతో శాలువా,పూలమాలలు సత్కరించి కేక్ కట్ చేసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.కోట నుండి సుమారు వందమంది దువ్వూరు జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన అనుచరులు, అభిమానులు ట్రాక్టర్లు,మోటార్ సైకిల్ తో రాలీగా బయలుదేరి ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దువ్వూరు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉంటూ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసిన పలగాటి భాస్కర్ రెడ్డి నిజాయితీని, శ్రమను గుర్తించి గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ భాస్కర్ రెడ్డికి కోట మండల అధ్యక్షుడు పదవిని నియమించడం ఎంతో హర్షనీయమని అన్నారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ సహకారాలతో కోట మండల అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కోట మండలం మరింత అభివృద్ధి చెందబోతుందని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జితేందర్ రెడ్డి,మర్రి పోలయ్య,మర్రి అనిల్,జనార్దన్ రెడ్డి అనుచరులు కార్తీక్,కిరణ్,మధు,చంద్ర తదితరులు భారీగా పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు శ్రీకాళహస్తిలో టీడీపీ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

ముఖ్యాంశాలు: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తొట్టంబేడు మండలం చిన్న సింగమల గ్రామంలో "సుపరిపాలనలో తొలిఅడుగు" డోర్-టు-డోర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రజలకు మెరుగైన పాలన, పారదర్శకతను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఐటి మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో, ముఖ్యంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించే పాంప్లెట్ను విడుదల చేశారు. 15 రోజుల క్రితం విడుదల చేసిన వైట్ పేపర్ ద్వారా ప్రభుత్వం నెరవేర్చిన వాగ్దానాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మరియు టీడీపీ కార్యకర్తలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సమస్యలను పరిష్కరించి, 'సూపర్ సిక్స్' ప్రణాళికలో భాగంగా అనేక వాగ్దానాలను నెరవేర్చింది.చిన్న సింగమల పంచాయతీలో అభివృద్ధి పనులు (మొత్తం ?3,52,78,532): ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు: 248 మంది లబ్ధిదారులకు ?1,24,38,000 తల్లికి వందనం: 128 మంది లబ్ధిదారులకు ?16,64,000 దీపం పథకం: 136 మంది లబ్ధిదారులకు ?3,45,932 పశువుల త్రాగునీటి తొట్టెలు: 2 యూనిట్లు, ?75,000 గోకులం షెడ్లు: 2 లబ్ధిదారులు, ?4,60,000 సి.సి. రోడ్లు: 120 మీటర్లు, ?4,25,000 స్వయం సహాయ సంఘాల రుణాలు: 2 గ్రూపులు, 390 మంది, ?1,91,22,300 సమాధి స్థలాలు: 6 ఉప గ్రామాలకు రహదారులు, 4000 మీటర్లు, ?82,000 గ్రామ పంచాయతీ నిధులతో కొత్త బోర్లు మరియు పైపులైన్లు: ?3,00,000 ప్రాణి సంరక్షణ (పశువుల ఆహార సబ్సిడీ): ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు 20 మంది, ?22,000 వ్యవసాయం (యూరియా ఎరువుల పంపిణీ): 92 మంది రైతులకు, ?2,16,000 సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు పంపిణీ: 18 మంది లబ్ధిదారులుభవిష్యత్ ప్రణాళికలు %డ% ఏ ఎం పి ప్రతిపాదనలు: అన్నదాత సుఖీభవ పథకం: 92 లబ్ధిదారులకు ?18,60,000

కొత్త పెన్షన్లు ఇళ్ల నిర్మాణం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులుకార్యక్రమంలో పాల్గొన్నవారు: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజా నాయుడు స్థానిక అధికారులు టీడీపీ నాయకులు గ్రామస్థులుఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించడమే కాకుండా, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రయత్నించారు. సుధీర్ రెడ్డి నాయకత్వం మరియు తెలుగుదేశం ప్రభుత్వం పై ప్రజల విశ్వాసం ఈ కార్యక్రమం ద్వారా స్పష్టంగా కనిపించింది.

# బాబు మేనిఫెస్టో గుర్తు చేస్తూ .. ఇంటింటికి తెలియజేయండి





## - వైసిపి జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి , మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి

శ్రీరంగరాజపురం :స్వర్ణసాగరం: (జూలై 2)

చంద్రబాబు నాయుడు ఎన్నికలు ఎప్పుడు ఇచ్చిన మేనిఫెస్టోను గుర్తు చేస్తూ ప్రతి గుమ్మం దగ్గరికి వెళ్లి, క్యూఆర్ కోడ్ ఆవిష్కరించి వివరించాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఇంచార్జ్ కృపా లక్ష్మి లు అన్నారు. ఎస్ ఆర్ పురం మండలం కొత్తపల్లి మిట్ట గ్రామంల, దీపిక కళ్యాణ మండపంలో బుధవారం బాబు మేనిఫెస్టో గుర్తుకు తెచ్చే కార్యక్రమంపై నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, నియోజకవర్గ ఇన్చార్జి కృపా లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మోసాల మేనిఫెస్టోతో ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. ఒక సంవత్సరం గడిచిన ప్రజలకు ఎలాంటి హామీ నెరవేర్చలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో సంపద సృష్టి అని చెబుతూ ...ఎలాంటి సంపద సృష్టించకుండా అప్పుల భూమిలో పడేస్తున్నారన్నారు .మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ బాబు నయవంచకుడని మోసాల మేనిఫెస్టో పెట్టి ప్రజలను మోసం చేసి గద్దె ఎక్కుతాడనన్నారు. ప్రజల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ,రానున్న రోజుల్లో ప్రతి నాయకుడు కార్యకర్తకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గురవారెడ్డి, మండల అధ్యక్షులు మనీ ,వెంకటరెడ్డి, శేఖర్ రాజు, విజయ్ కుమార్ రెడ్డి, పద్మనాదం రెడ్డి, తులసి యాదవ్, విజయ్ బాబు, డివి డిల్లయ్య, యువ నాయకుడు శ్యామ్ ,వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్వర్ణసాగరం



# "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమాన్ని ప్రారంభించిన- బొజ్జల సుధీర్ రెడ్డి







స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి

తెలుగుదేశం ప్రభుత్వంలో అమలవుతున్న అభివృద్ధి సంకల్పం పైశ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తొట్టంబేడు మండలం చిన్నసింగమల గ్రామంలో "సుపరిపాలనలో తొలిఅడుగు" డోర్ టు డోర్ (డి టు డి) కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలకు మంచి పాలనను పారదర్శకతను నేరుగా చేర్చేందుకు ఈ కార్యక్రమం ఒక విశేషమైన ప్రయత్నంగా నిలిచింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..సుపరిపాలనను అందించడం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే సాధ్యం అని స్పష్టంగా తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు విజనరీ నేతృత్వం, యువ, ప్రతిభావంతుడైన ఐటి మంత్రి శ్రీ నారా లోకేష్ మార్గదర్శకత్వంలోనే ఇది సాధ్యమవుతుందని అన్నారు.కార్యక్రమంలో భాగంగా, రాష్ట్రం మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఒక సంవత్సరం కాలంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించే పాంప్లెట్‌ను సీనియర్ టీడీపీ నాయకుల చేతుల మీదుగా విడుదల చేశారు. ఇప్పటికే 15 రోజుల క్రితం, వైట్ పేపర్ ద్వారా పూర్తి చేసిన వాగ్దానాలను, ముఖ్యమైన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు.డోర్ టు డోర్ ప్రచారంలో సుధీర్ రెడ్డి టీడీపీ కార్యకర్తలు గ్రామ ప్రజలకు గత ఏడాది కాలంలో రాష్ట్రంలోని, నియోజకవర్గంలో జరిగిన ప్రధాన అభివృద్ధి పనులు గురించి వివరించారు. ప్రజల నుండి ఫిర్యాదులు స్వయంగా స్వీకరించి,వాటి పరిష్కారం కోసం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ...మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, యువ నాయకుడు ఐటి మంత్రి శ్రీ నారా లోకేష్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాము. ప్రజలకు మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తాముఅన్నారు.ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సమస్యలు పరిష్కరించామన్నారు. సూపర్ సిక్స్ ప్రణాళికలో భాగంగా అనేక వాగ్దానాలను నెరవేర్చినట్లు తెలిపారు.చిన్నసింగమల పంచాయతీలో అభివృద్ధి పనులు ఇవే..రూ 3,52,78,532 నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడ్డాయి:

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు: 248 మంది లబ్ధిదారులకు రూ.1,24,38,000

తల్లికి వందనం: 128 మంది లబ్ధిదారులకు రూ.16,64,000

దీపం పథకం: 136 మంది లబ్ధిదారులకు రూ.3,45,932

పశువుల త్రాగునీటి తొట్టెలు: 2 యూనిట్లు, రూ.75,000

గోకులం షెడ్లు: ఇద్దరు లబ్ధిదారులు, రూ 4,60,000

సి.సి. రోడ్లు (120 మీటర్లు): రూ.4,25,000

స్వయం సహాయ సంఘాలకి రుణాలు ( గ్రూపులోని 390 మంది కి): రూ 1,91,22,300

సమాధి స్థలాలు (6 ఉపగ్రామాలకు రహదారులు, 4000 మీటర్లు): రూ 82,000

గ్రామ పంచాయతీ నిధుల ద్వారా కొత్త బోర్లు మరియు పైపులైన్లు: రూ 3,00,000

ప్రాణి సంరక్షణ (పశువుల ఆహార సబ్సిడీ, ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులు 20 మంది): రూ 22,000

వ్యవసాయం (యూరియా ఎరువుల పంపిణీ, 92 మంది రైతులకు): రూ 2,16,000

సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు పంపిణీ, 18 మంది లబ్ధిదారులు అందజేశారు.

అన్నదాత సుఖీభవ పథకం కింద 92 లబ్ధిదారులకు రూ 18,60,000 అందించనున్నారు.

కొత్త పెన్షన్లు, ఇళ్ల నిర్మాణం, అర్హులైనవారికి కొత్త రేషన్ కార్డులు త్వరలో మంజూరు అవుతాయన్నారు.

ప్రజలు చెప్పిన సమస్యలను ఎమ్మెల్యే అక్కడికక్కడే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రావుల మునిరాజా నాయుడు, నియోజవర్గ పరిశీలకులు అంకయ్య చౌదరి, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, దశరథ ఆచారి, చెంచయ్య నాయుడు, జయచంద్ర నాయుడు, ప్రతాప్ రెడ్డి నాగమల్లి దుర్గ ,కొన్నలి రమేష్,గుర్రప్ప, కుమారస్వామి,కమల్, సునీల్, గోపి, చంద్రారెడ్డి, భాస్కర్ నాయుడు, భాస్కర్,అధికారులు ప్రజలు పాల్గొన్నారు

# జులై 6న బాలల విజ్ఞాన కేంద్రం ప్రారంభం..




కనిగిరి స్వర్ణ సాగరం జులై 02

కాకి పిచ్చుక స్కూల్ వారి బాలల విజ్ఞాన కేంద్రం జులై 6న ఐడియల్ కంప్యూటర్ నందు ప్రారంభమవుతుందని సంస్థ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.బాలల విజ్ఞాన కేంద్రం అనేది పిల్లలు దైవత్వాన్ని కనుగొని వ్యక్తపరచడానికి ఒక వేదిక. పిల్లలు వారి సాంస్కృతిక మూలాలను అభినందించడానికి మరియు నైతిక విలువలను నేర్చుకోవడానికి వీలు కల్పిస్తుంది.ఇక్కడ ఆటలు యోగ, నీతి కథలు, కళలు మరియు చేతి పనుల ద్వారా నేర్పించడం జరుగుతుంది. విద్యార్థులకు వారానికి ఒకసారి ఆదివారం మరియు సెలవు రోజుల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిక్షణను ఇస్తారు. ఈ శిక్షణకు అర్హత 1వ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులు.ఈ శిక్షణ జులై నుంచి ఏప్రిల్ వరకు నిర్వహిస్తారు. శిక్షణాంతరం ప్రతి విద్యార్థికి గవర్నమెంట్ సర్టిఫికెట్ అందజేస్తామని ఆయన తెలిపారు.

# శ్రీకాళహస్తి పట్టణంలోని మార్కెట్ యార్డులో ఈరోజు ట్రాఫిక్ క్లియరెన్స్ కార్యక్రమం జరిగింది





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

ట్రాఫిక్ సిబ్బంది చేపట్టిన కీలక విధులు ఇవే: రహదారి భద్రత:

రహదారి భద్రతను నిర్వహించడం ట్రాఫిక్ ప్రవాహాన్ని నియంత్రించడం

పార్కింగ్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించడం ప్రమాద నివారణ: ట్రాఫిక్ నిబంధనలను పాటించేలా చూడటం ద్వారా ప్రమాదాలను నివారించడం ప్రమాదాలు జరిగిన సందర్భాలలో అవసరమైన సహాయాన్ని అందించడం సమాచారం అందించడం: ప్రజలకు ట్రాఫిక్ పరిస్థితుల గురించి సమాచారాన్ని అందించడం మార్గాలను సూచించడం

ట్రాఫిక్ నిర్వహణ: ట్రాఫిక్ జామ్‌లను నివారించడానికి చర్యలు తీసుకోవడం

వాహనాల సురక్షితమైన మరియు సాఫీగా ప్రయాణించేలా చూసుకోవడం

ప్రకటనల నియంత్రణ: రహదారులపై ప్రకటనలను నియంత్రించడం

అనుమతి లేని ప్రకటనలను తొలగించడం

# తొలి అడుగు ఇంటింటికి ప్రారంభించిన ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి



వి కోట స్వర్ణ సాగరం జూలై 2:-

చిత్తూరు జిల్లావి.కోట మండలం కొంగాటం పంచాయతీలోని పడిగల కుప్పం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి కార్యక్రమాన్ని ప్రారంభించిన పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు ఆయన వివరించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో అందించిన సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. అదేవిధంగా వ్యక్తిగత మరియు గ్రామ సమస్యలను ఆయన అడిగి తెలుసుకుని కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. అందులో ముఖ్యంగా తాగునీరు, డ్రైన్లు, రేషన్ తదితర అంశాలు ఆయన దృష్టికి వచ్చాయి. సమస్యలను వెంటనే పరిష్కరించి తన దృష్టికి రెండు రోజుల్లో తెలియజేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అంతకుముందు కార్యక్రమానికి హాజరైన ఆయనకు మండల నాయకులతోపాటు గ్రామస్తులు ఘన స్వాగతం తెలియజేసి సన్మానించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీ దగ్గు మళ్ల ప్రసాదరావు, చూడ చైర్ పర్సన్ హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, జిల్లా పార్టీ అధ్యక్షులు సి.ఆర్ రాజన్, మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్, నాయకులు రాంబాబు, చౌడప్ప, చంద్రశేఖర్, ధీరజ్, శబరీష్, మురుగేష్, సతీషు, లక్ష్మణ్, మైనార్టీ నాయకులు రూహుల్లా, ఉమర్, మరియు జనసేన నాయకులు దిలీప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జయలక్ష్మి కర్మ క్రియల్లో పాల్గొన్న- మధుసూదన్ రెడ్డి



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామ నగర్ కాలనీలో రాజేంద్ర సతీమణి జయలక్ష్మి కర్మ క్రియలు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియచేసారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ వైయస్సార్సీపి యువజన సంఘం అధ్యక్షుడు శ్రీవారి సురేష్, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్ ,మాజీ కౌన్సిలర్ కంటా ఉదయ్ కుమార్ ,తదితరులు సంతాపం తెలియజేశారు.

# నూతన అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ని అభినందించిన కోలా ఆనంద్

స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి




భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా శ్రీ పోకల వంశీ నాగేంద్ర మాధవ్ ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ వారిని సభలో ఆత్మీయంగా అభినందించారు. జయవాడలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన రాష్ట్ర అధ్యక్షుని ఎన్నిక జరిగిన సభలో బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు , జిల్లా అధ్యక్షులు, బిజెపి నాయకులతో కలిసి కోలా ఆనంద్ పాల్గొని అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మాధవ్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, రాష్ట్రాభివృద్ధి కోసం తమవంతు కృషి చేసి విజయవంతం చేయాలని కోలా ఆనంద్ ఆకాంక్షించారు.

# రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ ను సత్కరించిన డాక్టర్ చంద్రప్ప

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి



ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ ని తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ఘనంగా సత్కరించారు.భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల దర్శనార్థం విచ్చేశారు, రేణిగుంట విమానాశ్రయం లో బిజెపి ముఖ్య నాయకులతో కలిసి భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షుడు డా.చంద్రప్పవారి కుమారుడు తరుణ్ వీరిని శాలువతో సత్కరించి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు .

# అంకయ్యకు ఘన సన్మానం

స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి



శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ఆశీర్వాదంతో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర గ్రేవెన్స్ సెల్ సంయుక్త కార్యదర్శి గా నియమితులైన బావులూరు అంకయ్యని ఆంధ్రప్రదేశ్ నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కామి వెంకయశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా వాక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ సిరాజ్ భాష, కేవీబీపురం మాజీ జడ్పీటీసీ డేవిడ్, బిసి నాయకులు విజయకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జయరామయ్య కుటుంబానికి అండగా ఉంటా - మధుసూదన్ రెడ్డి



స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి బూడిదమిట్ట మద్దిన బాలాజి తండ్రి కీ:శే: మద్దిన జయరామయ్య (రిటైర్డ్ శ్రీకాళహస్తీశ్వరస్వామివారి దేవస్థానము జమేదారు) కర్మ క్రియలలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి మరియు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియచేసారు.ఈ కార్యక్రమంలో చిన్నప్ప,మైనంపాటి మస్తాన్,ధన,ధన, శ్రీకాళహస్తి నియోజకవర్గ వైయస్సార్సీపి యువజన సంఘం అధ్యక్షుడు శ్రీవారి సురేష్, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్ ,మాజీ కౌన్సిలర్ కంటా ఉదయ్ కుమార్ ,తదితరులు సంతాపం తెలియజేశారు.

# బిల్డింగ్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలి- కత్తి రవి




స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి నియోజకవర్గం లో స్వర్ణముఖి బ్రిడ్జి దగ్గర బిల్డింగ్ వర్కర్ సమస్యలను పరిష్కరించాలని వారి సమస్యలపై జిల్లా అధ్యక్షులు కత్తిరవి మాట్లాడుతూ.. బిల్డింగ్ వర్కర్స్ సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి నియోజకవర్గం కార్యదర్శి తొండు మల్లికార్జున్, నాయకులు నారాయణ,రవికుమార్, బాబు, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఎరువులు కోసం రైతులు పడిగాపులు





స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

ఎరువులు కోసం రైతన్నలు పడిగాపులు కావలసిన పరిస్థితి నెలకొన్నది.తొట్టంబేడు మండలంలోని తంగేళ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ కేంద్రం వద్ద యూరియా కావాలని రైతన్నలు బుధవారం మండుటెండలో బారులు తీరి నిలబడి పడిగాపులు కాశారు. ఎరువులు దుకాణాలలోనూ, వ్యవసాయ కేంద్రాల్లోనూ యూరియా లేని కారణంగా అరాకొర యూరియా కోసం రైతులు వ్యవసాయ కేంద్రాల వద్ద నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొన్నదని రైతన్న లు ఆవేదన వ్యక్తం చేశారు.

# బెంగళూరు - చెన్నై ఎక్స్ప్రెస్ హైవే బ్రిడ్జి పై నుండి కింద పడి వ్యక్తి మృతి.



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూలై 2

బంగారుపాళ్యం మండల పరిధిలోని మొగిలివారి పల్లి సమీపంలో బెంగళూరు చెన్నై ఎక్స్ప్రెస్ హైవే రోడ్డులో మొగలివారిపల్లి వద్ద బ్రిడ్జి పైన సెంట్రింగ్ పనులు చేస్తూ బెంగాల్ రాష్ట్రం సతీష్ నగర్ కు చెందిన ఆశిష్ మండల్ అతను నిన్నటి దినం ఉదయం 9:30 గంటలకు బ్రిడ్జిపై నుండి కింద పడిపోయి తలకు రక్త గాయం అవడం తో అతనిని బంగారుపాళ్యం ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అక్కడి నుండి తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించి రుయాసుపత్రి నందు చికిత్స పొందుతూ బుధువారం మరణించాడు.ఈ కేసును బంగారుపాళ్యం ఏ ఎస్సై మల్లప్ప నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బంగారుపాళ్యం ఎస్సై ప్రసాద్ తెలిపారు

# సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధికి మొదటి మెట్టు



## తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నాంది

## నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తా.....కూరపాటి

స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి (పార్టీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్) గా సత్యవేడు మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త కూరపాటి శంకర్ రెడ్డిని పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రోజు నియమించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను నాయకులను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలుపుతూ వారి సహకారంతో సత్యవేడు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని నూతన ఇంచార్జ్ కూరపాటి శంకర్ రెడ్డి తెలియజేశారు.

# ఉపాధ్యాయులకు వీడ్కోలు



స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మధనంబేడు జడ్పీ ఉన్నత పాఠశాలలో బదిలీ అయిన పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. బుధవారం పాఠశాల ప్రాంగణంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విమల ఆధ్వర్యంలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది.బదిలీల్లో భాగంగా ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ ఇరుగుళంకు బదిలీ అయిన చిన్నబాబు, ఆంగ్ల ఉపాధ్యాయులు గోపి నాగరాజు,సోషల్ ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, పిడి స్వర్ణ, స్పెషల్ ఎడ్యుకేషన్ దయ తదితరులకు ఉపాధ్యాయ బృందం పూలమాలవేసి సాలువతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు బోధన,విద్యా ప్రగతి తదితర అంశాలపై బదిలీ అయిన ఉపాధ్యాయులు చేసిన సేవలు ఎనలేనివని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు విమల కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అఖండ సాయి నామ సప్తాహ వేడుకలు ప్రారంభించిన.. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి





కనిగిరి స్వర్ణ సాగరం జులై 02

కనిగిరి షిర్డీ సాయిబాబా దేవస్థానంలో బుధవారం నుంచి సాయిబాబా అఖండ సాయి నామ సప్తాహము, గురుపౌర్ణమి వేడుకలను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి వైభవంగా ప్రారంభించ్చారు.ఈ అఖండ సాయి నామ సప్తాహము గురుపౌర్ణమి ఉత్సవాలును తొలుత ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ వారు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాలు ఓబులురెడ్డి,కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు,సంయుక్త కార్యదర్శి కొలిపర్తి మారుతి కుమార్,వాగిచెర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు తంగుటూరి గోవింద రావు,తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమయిఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి







## ప్రతి కుటుంబాన్ని కలిసి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాల అమలును వివరిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి స్వర్ణ సాగరం జులై 02

"సుపరిపాలనతో తొలి అడుగు" ఇంటింటి కార్యక్రమం పండుగలా జరిగింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల కనిగిరి నియోజకవర్గంలో బుధవారం నుండి సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రజల మద్దతు కలుపుకొని ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది.ప్రతి ఇంటికి వెళ్ళి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, అమలులో ఉన్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. అనంతరం గ్రామంలో ప్రజల నుండి విన్నతులు స్వీకరించారు. గ్రామంలోని సమస్యలు అడిగి తెలుసుకుని త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు .రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి హామీని నెరవేరుస్తోందని, ప్రజల మద్దతుతోనే ఈ మార్పు సాధ్యమవుతుంది" అని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం.

విడవలూరు, స్వర్ణ సాగరం జూలై 2 :



మండల కేంద్రంలో సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టామని ఈస్టర్ ఛానల్ డిసి చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి తెలిపారు. సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా పంచాయతీలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం పథకాలను వివరించారు. పథకాలు అందని వారితో మాట్లాడి ఆ వివరాలను ఫోన్లో యాప్ లో నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఎమ్మెల్యే సహకారంతో ఈ కార్యక్రమాన్ని పంచాయతీలో విజయవంతం చేస్తామని అయిన తెలిపారు, ఈ కార్యక్రమంలో పూండ్ల అచ్యుత్ రెడ్డి, సత్యవోలు సత్యం రెడ్డి, చెముకుల సీనయ్య,మాతూరు శ్రీనివాసులురెడ్డి, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బైక్ రైడింగ్ చేసే పోకిరిలపై ఉక్కుపాదం మోపిన సీఐ బాబి



నాయుడుపేట స్వర్ణ సాగరం జూలై 2

తిరుపతి జిల్లా నాయుడుపేట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ రైడింగ్ చేసే పోకిరిలపై ఉక్కు పాదం మోపుతున్నట్లు సిఐ బాబి అన్నారు..బుధవారం సిఐ బాబి మాట్లాడుతూనిషేధిత సౌండ్ హారన్ చేస్తూ బైకులపై రైడింగ్ చేసే యువతపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ బాబి వెల్లడించినట్లు తెలిపారు.ముఖ్యంగానాయుడుపేట పట్టణ పరిసర ప్రాంతాలలో ప్రజల మధ్య ద్విచక్ర వాహనదారులు నిషేధిత సౌండ్ హారన్,వాహనాలు నడపరాదని సిఐ బాబి వాహనాదాలకు తెలిపారు..పోలీసుల సూచనలను ధిక్కరించి నిషేధిత సౌండ్ హారన్ వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది..ముఖ్యంగా యువత బైక్ రైడింగ్ లు,నిషేధిత సౌండ్ హారన్ వాహనాలు నడపరాదని అలా నిబంధనలు ధిక్కరించి వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేసి నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వాహనదారులకు కఠినంగా హెచ్చరికలు జారీ చేశారు..

# గంజాయి బ్యాచ్ కి డ్రోన్ కెమెరా కంచె కట్టిన పోలీస్



రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 02

జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు గంజాయి తాగే వారిపై ఉక్కు పాదం మోపాలనే సంకల్పంతో రేణిగుంట పోలీస్ స్టేషన్ సరిహద్దులోని రేణిగుంట మండల పరిధిలోని తారకరామా నగర్, కరకంబాడి గ్రామంలో డ్రోన్స్ సహాయంతో గంజాయి, బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగే ప్రదేశాలపై నిఘా ఏర్పరిచారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట డిఎస్పి వై శ్రీనివాసరావు, పట్టణ సీఐ ఎస్ జయచంద్ర, ఏ అరుణ్ కుమార్ రెడ్డి, ఎస్ ఐ అరుణ్ కుమార్ రెడ్డి, తిరుపతి స్పెషల్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత వాడలోని బడికి వివక్షత చూపిన అధికారులు




బడుగు వెంకటేశ్వర్లు

కనిగిరి స్వర్ణ సాగరం జులై 02

విలీనంలో నిబంధనలు పాటించని అధికారులుప్రభుత్వ పాఠశాలల విలీన కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు నియమ నిబంధనలు పాటించకుండా వారిష్టానుసారంగా విలీనం చేశారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు రోపించారు.బుధవారం హనుమంతుడుపాడు మండలంలోని రసీదుపురం స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులు వీరి తల్లిదండ్రులతో కలిసి ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కూల్ కమిటీ తీర్మానం ఆమోదంతో ఒక కిలో మీటర్ లోపు ఉన్నటువంటి స్కూళ్లకు విద్యార్థిని విద్యార్థులు తక్కువ సంఖ్య ఉన్న స్కూళ్లను ఎక్కువ సంఖ్య ఉన్న స్కూల్లో విలీనానికి విద్యా కమిటీ చైర్మన్ ఆమోదంతో ప్రతిపాదన పంపాల్సి ఉండగా ఎక్కడా కూడా ఈ నిబంధనలు అమలు జరగలేదు అన్నారు. ప్రతిరోజు నాలుగు నుంచి ఎనిమిది కిలోమీటర్లు మూడో తరగతి చదివే విద్యార్థి తన బరువైనటువంటి పుస్తకాల బ్యాగులు వేసుకొని రోజువారీ స్కూలుకు వెళ్లటం సాధ్యసాధ్యాలను ఎందుకు పరిశీలించలేదని ప్రశ్నించారు. కేవలం పేదలకు చదువును దూరం చేయాలనే దురుద్దేశంతో ప్రైవేటు విద్యావ్యవస్థను ప్రోత్సహించాలనేటువంటి ప్రభుత్వ ఆలోచనను ఇక్కడ అమలు చేశారని వివరించారు. మార్గమధ్యలో అనేక వాగులు వర్షాకాలంలో ప్రమాదకరంగా మారుతున్నాయని కోతులు పెద్దల మీద సైతం చేతులు బ్యాగు ఉంటే దాడి చేసి బ్యాగులు తీసుకెళ్తున్నాయని ఇలాంటి స్థితిలో చిన్న పిల్లల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు మద్యం సేవించి రోడ్ల పక్కన బ్రిడ్జిల పక్కన కొంతమంది ఆకతాయిలు కూర్చొని ఉంటున్నారని ఆడపిల్లలు ఇలాంటి పరిస్థితుల్లో నడుచుకుంటూ ఒంటరిగా వెళితే వీరికి రక్షణ ఎక్కడ ఉండండి వస్తుంది అని తెలిపారు.కనీస%శీ% మాట కూడా చెప్పకుండా మమ్ములను అధికారులు మోసం చేశారని ఆవేదన వ్యక్తపరిచారు. ఆడపిల్లలకు జరగరానిది ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని, ప్రభుత్వానికి చేతులు ఎత్తి దండం పెడుతున్నా దయచేసి విలీనం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కన్నీటి పర్వమైనారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో తల్లిదండ్రులు గ్రామ పెద్దలైనటువంటి గుంటి యేసేపు సుందర్రావు గుంటి సాల్మన్ గుంటి బోయేజు పరిశిపోగారోణం గుంటి అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# చెంగారెడ్డీ పల్లె లో పల్లె నిద్ర చేసిన పట్టణ పోలీస్ సిబ్బంది

రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 02



పల్లె నిద్రలో భాగంగా రేణిగుంట చెంగారెడ్డి పల్లె కి రేణిగుంట పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ జయచంద్ర తమ సిబ్బంది తో కలిసి నిర్వహించారు. పల్లె నిద్రలో భాగంగా అక్కడి ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి సీఐ జయచంద్ర సైబర్ క్రైమ్, మహిళపై అత్యాచారాలు, డ్రగ్స్, రోడ్ యాక్సిడెంట్స్ గురించి వివరించారు. సమావేశం అనంతరం చిన్నపిల్లలకి బుక్స్ మరియు పెన్నులు పంచి పెట్టారు.






# 'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్‌లో బాలకృష్ణ!

తెలుగు యువతను విశేషంగా ఆకట్టుకున్న సినిమాలలో 'ఈ నగరానికి ఏమైంది?' ఒకటి. తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌ని అందుకుంది. అయితే ఈ సినిమా సీక్వెల్ కోసం ప్రేక్షకుల ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజాగా సీక్వెల్‌ను ప్రకటించాడు దర్శకుడు తరుణ్ భాస్కర్. 'ఈ%చీ%ఈ రిపీట్' అనే టైటిల్‌తో ఈ సీక్వెల్ రాబోతుండగా.. విశ్వక్ సేన్, సాయిసుశాంత్‌రెడ్డి, అభినవ్ గోమటం, వెంకటేష్ కాకుమాను ఈ సీక్వెల్‌లో కూడా హంగామా చేయనున్నారు. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో నటుడు నందమూరి బాలకృష్ణ (%ధీుశ్రీఖనీతీఅంష్త్రఖు%) అతిథి పాత్రలో కనిపించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. విశ్వక్ సేన్‌కి బాలయ్య అంటే ప్రత్యేక అభిమానం. ఇప్పటికే ఈ విషయాన్ని చాలాసార్లు పలు ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. అయితే ఈ రిలేషన్‌తోనే బాలయ్యని 'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్‌లో నటించమని విశ్వక్ అడిగినట్లు తెలుస్తుంది. దీనికి బాలయ్య కూడా ఒకే చెప్పినట్లు సమాచారం. అయితే ఇది నిజమో కాదో తెలియాలంటే సినిమా వచ్చేవరకు ఆగాల్సిందే. సురేష్ ప్రొడక్షన్ బ్యానర్‌పై డి.సురేశ్‌బాబు, సృజన్ యరబోలు నిర్మిస్తున్న ఈ సినిమాకు వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నాడు.

# అల్లు అర్జున్ స్టార్‌డమ్‌ని మరెవరూ టచ్ చేయలేరు..

పుష్ప2 సినిమా అల్లు అర్జున్ స్టార్‌డమ్‌ని ఆకాశానికి చేర్చిందనేది తెలిసిందే. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అనేక మంది టాప్ స్టార్స్ ఉండగా ఒక్కసారిగా వీరందరినీ మన బన్నీ దాటేశాడు. తన తదుపరి సినిమాకి ఏకంగా రూ.300కోట్ల రెమ్యునరేషన్ అందుకుంటున్నాడనే వార్త టాప్ బాలీవుడ్ స్టార్స్‌కి కూడా దిమ్మదిరిగిపోయేలా షాక్ ఇచ్చింది. ఓ వైపు ఎంతో కాలంగా ఇంటర్నేషనల్ స్టార్స్‌గా వెలుగొందుతున్న ఎందరో బాలీవుడ్ హీరోలు, మరోవైపు ఇటీవలే గ్లోబల్ స్టార్స్‌గా మారిన దక్షిణాది హీరోలు.. మరి వీరందరిలో భవిష్యత్తులో బన్నీని బీట్ చేయగల హీరో ఎవరు? అనే ప్రశ్నలు చర్చలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే అల్లు అర్జున్ స్టార్‌డమ్‌ని బీట్ చేయడం ఇప్పట్లో మరెవరికీ సాధ్యం కాదు ఓ టాప్ డైరెక్టర్ తేల్చేయడం విశేషం. ఆయన కూడా సాదా సీదా హిందీ సినిమాల దర్శకుడేమీ కాదు అనేక హిట్ చిత్రాలు అందించిన అగ్రగామి బాలీవుడ్ దర్శకుడు మధుర్ భండార్కర్ తాజాగా ఆయన మాట్లాడుతూ ఈ అభిప్రాయం వ్యక్తం చేయడం సంచలనంగా మారింది. "సమీప రోజుల్లో, ఎవ్వరూ కూడా అల్లూ అర్జున్ దక్కించుకున్న క్రేజ్‌ను కనీసం తాకలేరు. ఆయన నిజమైన పాన్‌ఇండియా స్టార్" అని మధుర్ భండార్కర్ అన్నారు. అంతేకాదు.. పుష్ప సినిమా కోసం అల్లు అర్జున్ ఆ పాత్రలో పరకాయ ప్రవేశం చేసిన తీరు. ఆయన ట్రాన్స్‌ఫర్మేషన్ భారీగా మాస్ ఆకర్షణను సంపాదించి పెట్టిందని ప్రాంతాలకతీతంగా అల్లు అర్జున్‌ను ప్రేక్షకులతో కనెక్ట్ చేసిందని ఆయన అభిప్రాయపడ్డారు. పుష్ప సినిమా విజయం గతంగా మారిపోయినా ఇప్పటికీ అల్లు అర్జున్‌ను ప్రశంసిస్తున్న వారి జాబితా అంతకంతకూ పెరిగిపోతుండడం విశేషం. బన్నీని ఆకాశానికి ఎత్తేస్తున్న బాలీవుడ్ ప్రముఖుల్లో మధుర్ భండార్కర్ మాత్రమే కాదు అల్లు అర్జున్ మాత్రమే పుష్ప చేగలడంటూ బాలీవుడ్ టాప్ హీరో హృతిక్ రోషన్ అన్నాడు. అతని ఎనర్జీ ఎక్స్‌ట్రార్డినరీ అంటూ యువ హీరో కార్తీక్ ఆర్యన్ పొగిడితే...ఐకాన్‌స్టార్‌తో ఒక్కసినిమాలో అయినా నటించాలని ఉందని బాలీవుడ్ నటి అనన్య పాండే తపిస్తున్నారు. అతని లాంటి డ్యాన్సర్‌ని చూడలేదని టాప్ కొరియోగ్రాఫర్ ఫరాఖాన్ తేల్చేశారు. ఆయన ఎనర్జీ మరెవరికీ సాధ్యం కాదు అని బాలీవుడ్‌లో ఎనర్జిటిక్ హీరోగా పేరున్న షాహిద్ కపూర్ ఒప్పేసుకున్నాడు. అతనో స్టైల్ ఐకాన్ అంటూ మరో బాలీవుడ్ స్టార్ రణవీర్ సింగ్‌లు...అభివర్ణించాడు. ఇలా ఎందరో బన్నీపై భారీ స్థాయిలో ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. త్వరలో షూటింగ్ ప్రారంభం కానున్న అల్లు అర్జున్ అట్లీల సినిమా పై అంచనాలను వీరి అభిప్రాయాలు మరింతగా పెంచేస్తున్నాయనేది నిజం. ఈ నేపథ్యంలో ఆ స్థాయి అంచనాలను అందుకోవడానికి బన్నీ అట్లీ ద్వయం మరింతగా కృషి చేయకతప్పదు.



# చివరి శ్వాస వరకు నటిగానే ఉంటా.. 'డాక్టర్' రూమర్‌పై హీరోయిన్ క్లారిటీ

కోమలి ప్రసాద్ నటిగా తెలుగు తెరపై తనకు వచ్చి అవకాశాల్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి నటిగా పేరు సంపాదించుకున్నారు. ఇక త్వరలోనే 'శశివదనే' చిత్రంతో తెరపైకి రాబోతోన్నారు. ఈలోపు కోమలి ప్రసాద్ మీద సోషల్ మీడియా, మీడియాలో ఓ అసత్య ప్రచారం మొదలైంది. యాక్టింగ్ కెరీర్‌ను వదిలి పెట్టారని, డాక్టర్ వృత్తిలోకి వెళ్లారని కోమలి ప్రసాద్ మీద రూమర్లు క్రియేట్ చేశారు. దీంతో ఈ వార్తల్ని ఖండిస్తూ కోమలి ప్రసాద్ సోషల్ మీడియాలో పోస్ట్ వేశారు. 'అందరికీ నమస్కారం. నేను డాక్టర్ అయ్యానని, నటనకు పూర్తిగా దూరం అయ్యానంటూ అసత్య ప్రచారాలు, తప్పుదోవ పట్టించే వార్తల్ని ప్రచురిస్తున్నారు. ప్రముఖ మీడియా సంస్థలు కూడా ఈ రూమర్లను నిజం అన్నట్టుగా ప్రచారం చేస్తున్నాయి. కానీ ఇందులో ఎలాంటి నిజం లేదని అందరికీ స్పష్టంగా తెలియజేయాలని అనుకుంటున్నాను. ఎన్నో కష్టాలు ఎదుర్కొని, ఎంతో కష్టపడి ఇప్పటి వరకు సినిమాల్లో కెరీర్‌ను కొనసాగిస్తూ ఈ స్థాయి వరకు వచ్చాను. ఆ శివుని ఆశీస్సులతో నా కెరీర్‌ను ముందుకు సాగిస్తున్నాను. నాలో, నా శ్రేయోభిలాషులలో అనవసరమైన ఆందోళనలను రేకెత్తించేలా ఈ రూమర్లను ప్రచారం చేస్తున్నారు. ఇలా తప్పుదారి పట్టించే సమాచారం వ్యాప్తి చెందకూడదని నేను కోరుకుంటున్నాను. అందుకే ఈ స్పష్టతనిస్తూ పోస్ట్ వేస్తున్నాను. చివరి శ్వాస వరకు నటిగా నా బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తూనే ఉంటాను. ఈ ప్రయాణంలో నా వెన్నంటే ఉన్న నా శ్రేయోభిలాషులందరికీ, నా కంటే నన్ను ఎక్కువగా నమ్మిన వారందరికీ ధన్యవాదాలు. నేను ప్రస్తుతం నా స్క్రిప్ట్‌లను జాగ్రత్తగా ఎంచుకుంటున్నాను. త్వరలో కొత్త ప్రకటనలతో మీ అందరినీ చాలా గర్వపడేలా చేస్తాను' అని కోమలి ప్రసాద్ అన్నారు



# బాలీవుడ్‌లో అవకాశాలు.. నా అభిమానులను బాధపెట్టే సినిమాలు చేయను



మంచు విష్ణు తన డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్పను బాలీవుడ్ డైరెక్టర్ ముకేశ్ కుమార్‌తో తీశారు. టాలీవుడ్‌లో ఎవరూ దొరకలేదా? అంటే? వరుస ఫ్లాపులు అందుకున్న తనతో కన్నప్ప వంటి మైథాలజీ సినిమా తీసేందుకు ఎవరూ ముందుకు రారని అసలు విషయం చెప్పారు. అందుకే మహాభారత్ సీరియల్ తీసిన ముకేశ్‌తో కన్నప్ప సినిమాను తెరకెక్కించినట్లు వెల్లడించారు. మరి హీరోగా బాలీవుడ్‌లో అడుగుపెట్టే ఆలోచనలేమైనా ఉన్నాయా? అంటే విష్ణు ఇలా స్పందించారు. ఇండియా టుడేకు ఇచ్చిన ఇంటర్వ్యూలో విష్ణు మాట్లాడుతూ.. చాలాకాలం క్రితం హిందీలో సినిమా చేయమని కొందరు నన్ను సంప్రదించారు. కానీ వారు ఆఫర్ చేసినవేవీ నాకు నచ్చకపోవడంతో అక్కడ సినిమాలు చేయలేదు. పైగా నటుడిగా నాకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్నాను. అదే సమయంలో అభిమానుల ప్రేమను పొందాను. వారిని నేను గౌరవించాల్సిన అవసరం ఉంది. ఏవి పడితే అవి చేసి వారిని నేను బాధపెట్టలేను. ఉదాహరణకు స్టార్ హీరో అజిత్‌ను తీసుకుందాం. ఆయన ఇండియాలోనే పెద్ద సూపర్‌స్టార్స్‌లో ఒకరు. షారూఖ్ ఖాన్ అశోక మూవీలో ఆయన సైడ్ రోల్ చేశారు. అది నాకు నచ్చలేదు. అజిత్ అన్నతో మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు.. మీరు ఇంత చిన్న పాత్ర చేసినందుకు నిరాశచెందాను అని చెప్పాను. అందుకాయన చిన్నగా నవ్వి సైలెంట్‌గా ఉండిపోయారు. కాబట్టి ఏదో ఒక రోల్.. అని లైట్ తీసుకుని సినిమా చేయలేను. జనాలకు నచ్చినా, నచ్చకపోయినా నా ఇష్టమొచ్చిన సినిమాలు చేస్తా అని సెల్ఫిష్‌గా ఆలోచించలేను అని విష్ణు చెప్పుకొచ్చారు. కన్నప్ప సినిమా విషయానికి వస్తే.. విష్ణు తిన్నడు/కన్నప్పగా నటించారు. అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్‌లాల్, శరత్‌కుమార్, కాజల్ ముఖ్య పాత్రలు పోషించారు. జూన్ 27న విడుదలైన ఈ చిత్రానికి పాజిటివ్ టాక్ లభించింది.